జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏరియా/నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

నిజామాబాద్ | శనివారం 4 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 144 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, విశేషం: సంకటహర చతుర్థి, సూర్యోదయం: 5:30 । సూర్యాస్తమయం: 6:33 , చంద్రోదయం: 9:08 । చంద్రాస్తమయం: 8:04 , తిథి: బహుళ తదియ ఉ. 8:53 వరకు, తదుపరి చవితి, నక్షత్రం: శ్రవణం ఉ. 10:16 వరకు, తదుపరి ధనిష్ఠ, యోగం: విష్కంభం సా. 4:12 వరకు, తదుపరి ప్రీతి కరణం: భద్ర ఉ. 8:53 వరకు, తదుపరి బవ రా. 9:14 వరకు, తదుపరి బాలవ

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

## అమ్మచేతి వంట..
# స్టీల్‌బాక్సులో మంచిదంట



ఆర్మూర్: ఉదయాన్నే లేచిన పిల్లలు స్కూళ్లకు వెళ్లడానికి హడావుడి చేస్తుంటారు. పుస్తకాలు సర్దుకోవడం, బ్యాగులను సిద్ధం చేసుకుంటూ ఉంటారు. ఇక తల్లులు హడావుడిగా వంట గదిలో టిఫిన్ చేయడంతో పాటు మధ్యాహ్నం కోసం లంచ్ బాక్స్ రెడీ చేస్తుంటారు. వేడివేడి భోజనాన్ని ప్లాస్టిక్ బాక్సుల్లో పెట్టి బడికి పంపిస్తుంటారు. కానీ ప్లాస్టిక్ లంచ్‌బాక్సులు ఏమాత్రం మంచిది కాదు. అవి పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని తల్లిదండ్రులు గ్రహించాలి. అన్నం, కూరలను ప్లాస్టిక్ డబ్బాల్లో పెట్టడం వల్ల వేడికి ప్లాస్టిక్‌లో ఉండే హానికరమైన రసాయనాలు బిస్ఫినాల్ కరిగి ఆహారంలో కలుస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఇలాంటి ఆహారాన్ని ప్రతిరోజూ తినడం వల్ల వారి హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. పిల్లల్లో నాడి సమస్యలు, ఏకాగ్రత లోపం తదితర సమస్యలు ఏర్పడతాయని ఆర్మూర్‌కు చెందిన పిల్లల వైద్యుడు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యాలు కూడా పిల్లల్లో అవగాహన కల్పించాలి. స్టీల్ బాక్సులు వాడేలా ప్రోత్సహించాలి. ప్లాస్టిక్ బాక్సులతో వచ్చే అనారోగ్య సమస్యల గురించి వివరించాలి. ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పమని సూచించాలి.

## పెచ్చులూడుతున్నాయి..
# ఉరుస్తున్నాయి
### వసతి గృహాల్లో సమస్యలే సమస్తం



ప్రభుత్వం పేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి సంక్షేమ వసతి గృహాలు నడుపుతోంది. అయితే అవి క్షేత్రస్థాయిలో సమస్యలకు నిలయాలుగా మారాయి. కొన్ని చోట్ల భవనాలు శిథిలదశలో ఉండగా.. మరికొన్ని చోట్ల కనీస సౌకర్యాలు లేవు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో 'న్యూస్‌టుడే' ప్రతినిధులు పలు హాస్టళ్లను పరిశీలించారు. గోడలు నాని.. గదుల్లోకి నీళ్లు వస్తున్నాయి. హాస్టల్ పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. శుద్ధజల యంత్రాలూ పని చేయడం లేదు. కలుషిత జలాలు తాగితే వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**విరిగిన తలుపులు**

బాన్సువాడ బీసీ బాలుర వసతిగృహంలో మొత్తం 100 మంది విద్యార్థులకు అవకాశం ఉంది. ప్రస్తుతం 84 మంది వసతి గృహంలో ఉన్నారు. హాస్టల్ భవనాన్ని 38 ఏళ్ల కిందట నిర్మించారు. వర్షం కురిస్తే గదులు ఉరుస్తాయి. స్నానపు గదులు, మరుగుదొడ్ల తలుపులు విరిగిపోయాయి. కొన్ని కిటికీలు సైతం సరిగా లేవు

# మత్తు దిగట్లే.. మార్పు రావట్లే

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వేలాదిగా పట్టుబడుతున్న



**మారాల్సింది యువతే..**

**కామారెడ్డి**

జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, అందులో చిక్కుకుంటున్న యువత సంఖ్య ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు భద్రతా వారోత్సవాలు, పోలీసుల కౌన్సెలింగ్‌లు, కోర్టుల జైలు శిక్షలు.. ఏవీ యువతలో మార్పు తీసుకురాలేకపోతున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటివరకు వెయ్యి మందికి పైగా జైలు శిక్షను అనుభవించినా.. పరిస్థితిలో మార్పు రావడం లేదు. మద్యం తాగి వాహనం నడపడం అనేది కేవలం ట్రాఫిక్ ఉల్లంఘన కాదు అది 'తెలిసి చేస్తూ.. ఇతరుల ప్రాణాలకు ముప్పు తెచ్చే నేరం' అని న్యాయస్థానాలు తీవ్రంగా పరిగణిస్తున్నాయి. రక్తంలో ఆల్కహాల్ శాతం అనుమతించిన పరిమితి (30ఎంజీ పర్ 100ఎంల్) కంటే ఎక్కువగా రీడింగ్ చూపించినప్పుడు న్యాయమూర్తులు క్షమించడం లేదు. 35ఎంజీ వచ్చిన వారిపై కేసు నమోదు, జరిమానా.. అదే 200 ఎంజీ కంటే ఎక్కువ వచ్చిన వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తున్నారు. కేసు తీవ్రతను బట్టి ఒక రోజు నుంచి 30 రోజుల వరకు జైలు శిక్షలు వేస్తున్నారు.

**ప్రధాన కారణాలు ఇవీ..**

వైన్స్ దుకాణాలతో పాటు బెల్ట్ షాపులు, కల్లు దుకాణాలు విచ్చలవిడిగా ఏర్పడడం
యువత మద్యానికి, కల్లుకు బానిస కావడం ఓ ప్రధాన సమస్య
'ఎంత తాగినా బండిని కంట్రోల్ చేయగలను' అనే గుడ్డి నమ్మకం
మద్యం తాగి బైకులు, కార్లను వేగంగా నడపడం ఒక ట్రెండ్‌గా మారడం

**తనిఖీలు ముమ్మరం**

మెజార్టీ రోడ్డు ప్రమాదాలు మద్యం తాగి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయి. ప్రమాదాలను తగ్గించడానికి, యువతలో మార్పు తీసుకురావడానికి జిల్లా పోలీసు యంత్రాంగం తనిఖీలు ముమ్మరం చేస్తోంది. ప్రతి రోజూ పాయింట్లు మారుస్తూ.. ప్రధాన కూడళ్లతో పాటు బార్‌లు, వైన్ షాపులు ఉన్న అంతర్గత రహదారులను సైతం జల్లెడ పడుతున్నారు. 24 గంటల నుంచి 48 గంటల్లోనే నిందితులను న్యాయమూర్తుల ముందు ప్రవేశపెడుతున్నారు. ఈ ఏడాది పట్టుబడిన వారిలో గరిష్ఠంగా 30 రోజులు ఇద్దరికి.. కనిష్ఠంగా ఒక్క రోజు జైలు శిక్ష 827 మందికి విధించారు. 2 నుంచి 15 రోజుల మధ్య జైలు శిక్ష పడినవారు మరో 333 మంది ఉండటం గమనార్హం.

కేవలం తనిఖీలు పెంచడం, చట్టాలు కఠినతరం చేయడం కాదు.. యువత ఆలోచన విధానం మారాలి. తాగి వాహనం నడిపేవారు అతివిశ్వాసాన్ని వదులుకోవాలి. మద్యం తాగినప్పుడు మెదడు స్పందించే వేగం తగ్గుతుందని గ్రహించాలి. కోర్టులు, జైళ్ల చుట్టూ తిరిగే పరిస్థితి రాకముందే పిల్లలను తల్లిదండ్రులు మందలించాలి. మద్యం మత్తులో వాహనం నడపడం అంటే ప్రాణాలతో చెలగాటం

## నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గంజాయి విక్రేతల అరెస్టు..

ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ బృందం దాడులు



**వినాయక్ :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాలలో గంజాయి విక్రయిస్తున్నట్టుగా సమాచారం అందడంతో ఎన్ ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం దాడులు నిర్వహించినట్లు ఎన్ ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు నగరంలోని పూలాంగ్ చౌరస్తా, బోధన్ బస్టాండ్ ఏరియాలో దాడులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఇందు గంజాయి విక్రయిస్తున్న షేక్ సమీర్, మమ్మద్ రిజ్వాన్ అనే ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి గ్రా.200ల ఎండు గంజాయి, రెండు మొబైల్ ఫోన్ లు సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసే రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్సై రామ్ కుమార్‌తో పాటు సిబ్బంది భూమన్న, విట్టల్, లక్ష్మీ నర్సయ్య ,శివకుమార్, సాయికుమార్, శ్యాంసుందర్, ప్రకాష్ పాల్గొన్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా.. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే



**పెద్ద కొడప్‌గల్ :** బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే భరోసా ఇచ్చారు. కామారెడ్డి జిల్లా పెద్దకొడప్‌గల్ మండలంలోని పలు బాధిత కుటుంబాలను ఆయన శుక్రవారం పరామర్శించారు. కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండలంలోని బేగంపూర్ తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దన్ను తల్లికి ఇటీవల ఆటో బోల్తా పడిన ప్రమాదంలో కాలు విరగడంతో చికిత్స పొందారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకున్న హన్మంత్ షిండే వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే అదే తండాకు చెందిన బలరాం తల్లి గుండెపోటుతో కొద్ది రోజుల క్రితం మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు విజయ్ దేశాయ్, పార్టీ నాయకులు సతీష్ యాదవ్, సంగప్ప దేశాయ్, పెండ్యాల సుధీర్ కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా.. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే




**పెద్ద కొడప్ గల్, :** ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పెద్ద కొడపగల్ మండల దీ=ా నాయకులు, కార్యకర్తలతో మండల కేంద్రంలో శుక్రవారం ూ×= సమావేశం నిర్వహించారు. జుక్కల్ నియోజకవర్గంలోని పెద్ద కొడప్ గల్ మండలంలోని దీ=ా మాజీ మండల అధ్యక్షుడు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఇంటింటి ఓటరు గణన విధివిధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా బీఎల్ఓల (దీూం) సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే షిండే మాట్లాడుతూ ఇంటింటి ఓటరు గణనను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతీ ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీఎల్ఓలు, పార్టీ కార్యకర్తలు ఎలాంటి అధైర్యానికి గురికావద్దని, ప్రతీ కార్యకర్తకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు విజయ్ దేశాయ్, నాయకులు సతీష్ యాదవ్, సంగప్ప దేశాయ్, గుండె రావు, కండే రావు, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పిట్లంలో ఇంటింటికీ ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ..

ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న బీఎల్వోలు



**కామారెడ్డి/పిట్లం, జులై 3 :** ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పిట్లం మండలంలో దీూలు ఇంటింటికీ వెళ్లి ూ×= దరఖాస్తు ఫారాలను పంపిణీ చేస్తున్నారు. ఓటర్లకు ఫారాల వినియోగ విధానాన్ని వివరించడంతో పాటు, అర్హులైన ప్రతీ ఒక్కరూ తమ వ్యక్తిగత వివరాలను సరిచూసుకుని అవసరమైన ఆధార పత్రాలతో నిర్ణీత గడువులోగా దీూలు లేదా సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించాలని సూచిస్తున్నారు. ఈ ప్రత్యేక సవరణ ద్వారా కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ, చిరునామా మార్పులు వంటి ప్రక్రియలు పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు చర్యలు చేపట్టారు. ప్రతీ అర్హత గల ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి.. సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య



**సిరికొండ :** ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య అన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్యశోధక్ పాఠశాలలో జాతీయ హరిత దళం (ఎన్‌జీసీ) ఆధ్వర్యంలో శుక్రవారం ప్లాస్టిక్ నియంత్రణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యం నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న తీవ్రమైన పర్యావరణ సంక్షోభం. ఒక్కసారి వాడి పడేసే ప్లాస్టిక్ సంచులు నేల, నీరు, గాలిని కలుషితం చేస్తూ జీవవైవిధ్యానికి, మానవ ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్కరూ తమ నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని ఆయన పిలుపునిచ్చారు. షాపింగ్‌కు వెళ్లేటప్పుడు గుడ్డ సంచులు, కాగితపు సంచులను తప్పనిసరిగా వాడాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులే మార్పుకు నాంది పలకాలి అని సూచించారు. అనంతరం ప్లాస్టిక్ నియంత్రణ, దాని దుష్ప్రభావాలపై రూపొందించిన అవగాహన గోడపత్రులను ప్రిన్సిపాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్‌జీసీ ఇన్‌చార్జి ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రీవెంజ్ పాలిట్రిక్స్...

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న పరిపాలనాపరమైన బదిలీల నిర్ణయాలపైనా రాజకీయం చేస్తున్నారు బీఆర్ఎస్ నేతలు. బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సతీమణి, సీనియర్ ప్రభుత్వ అధికారిణి లక్ష్మీబాయిని ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ పోస్టు నుండి సహకార శాఖ పరిధిలోని హౌసింగ్ ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీ నేరుగా ముఖ్యమంత్రి చేయించారని? కనీసం వాహన సౌకర్యం కూడా లేకుండా చేయాలనే కుట్రతోనే అప్రాధాన్య పోస్టుకు పంపారంటూ విమర్శలు ప్రారంభఇంచారు.ఇప్పటికే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యక్తిగత సిబ్బందితో పాటు కారు సౌకర్యాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవడంపై ఆయన హైకోర్టును ఆశ్రయించి పాక్షిక ఉపశమనం పొందారు. అక్కడ రిలీఫ్ దక్కడంతో తట్టుకోలేకే, ప్రభుత్వం తనపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా భార్యను టార్గెట్ చేసిందని, రేవంత్ రెడ్డి హిట్లర్‌లా వ్యవహరిస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆర్ఎస్పీ అంటున్నారు. అయితే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భార్య అయినంత మాత్రాన ఆమెకు ఎప్పుడూ లూప్‌లైన్ కాకుండా కేవలం ప్రాధాన్యత కలిగిన పోస్టులనే కేటాయించాలా అనే ప్రశ్న ఇతరుల నుంచి వస్తోంది.ఒక ప్రభుత్వ అధికారిగా నియమితులైనప్పుడు ఏ శాఖలోనైనా, ఏ బాధ్యతలనైనా నిర్వహించాల్సి ఉంటుంది. ఆమె భర్త బీఆర్ఎస్‌లో ఉన్నారని చెప్పి, గతంలో అనుభవించిన అన్ని లగ్జరీలు, వాహన సౌకర్యాలు ఎప్పటికీ అలాగే ఉండాలని కోరుకోవడం.. బదిలీ చేస్తేనే భయపడి వేధించినట్లు కలరింగ్ ఇవ్వడం విడ్డూరంగా ఉందనే కామెంట్లు వస్తున్నాయి. లక్ష్మీబాయిని ఉద్యోగం నుంచి తొలగించలేదు కదా, కేవలం ఒక విభాగం నుండి మరో విభాగానికి బదిలీ చేసిన దానికి ప్రభుత్వం భయపడిపోయింది అంటూ సింపతీ నరేటివ్స్ బిల్డ్ చేయడం హాస్యాస్పదంగా ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ విధమైన మైండ్ గేమ్స్ , కక్షసాధింపు కార్డ్ ప్లే చేయడం ద్వారా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ రాజకీయంగా ఏం సాధిస్తారో కానీ.. పరిపాలనలో బదిలీలు అనేవి ప్రభుత్వాల విచక్షణాధికారాలనే ప్రాథమిక నిజాన్ని వారు ముందుగా తెలుసుకోవాలని పెదవి విరుస్తున్నారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ బదిలీలు చేస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. కానీ.. తాము అన్నింటికీ తెగించిన తర్వాతే రాజకీయాల్లోకి అడుగు పెట్టామని ఆయన తేల్చి చెప్పారు. రాజకీయంగా తమను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగానే మొదట తన సెక్యూరిటీని తగ్గించారని.. ఇప్పుడు తన భార్యను ట్రాన్స్‌ఫర్ చేశారని విమర్శించారు. తనకు భద్రతను తగ్గించడంపై తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. అక్కడ తనకు పాక్షికంగా ఉపశమనం లభించిందని గుర్తు చేశారు.హైకోర్టులో తనకు రిలీఫ్ రావడంతో దాన్ని జీర్ణించుకోలేక.. రేవంత్ రెడ్డి సర్కార్.. తన సతీమణిని అన్యాయంగా టార్గెట్ చేసుకున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తన భార్యకు అసలే సంబంధం లేని వేరే డిపార్ట్‌మెంట్‌కు ఆమెను ట్రాన్స్‌ఫర్ చేశారని మండిపడ్డారు. బెదిరింపులు, కక్షసాధింపు చర్యలకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. తాము వెనకడుగు వేసే ప్రసక్తే లేదని.. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి నిత్యం పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## గన్నారం గ్రామంలో దళితులపై దాడిని నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి )జూలై 3:** ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో దళితులపై జరిగిన దాడిని నిరసిస్తూ పలువురు దళితులు శుక్రవారం ఇందల్వాయి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు. గ్రామంలో దళితులపై జరుగుతున్న అన్యాయాలను వెంటనే అరికట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ, గన్నారం గ్రామంలో దళితులపై జరిగిన దాడికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దళితులపై అమలు చేస్తున్న గ్రామ బహిష్కరణను తక్షణమే రద్దు చేయాలని కోరారు. అలాగే, "మా భూమి మాకు కావాలి", "వీడీసీని రద్దు చేయాలి" అంటూ నినాదాలు చేశారు. గ్రామంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని బాధిత దళిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని, భూమి సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ మహేష్ సాయిలు నాయకులు, దళిత మహిళలు, యువకులు పిల్లలు పెద్దలుసంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.

## బోధన్ మండలం నర్సాపూర్ గ్రామంలో తెలంగాణ భూముల భూ భారతి రిసర్వే

కార్యక్రమంపై గ్రామ సభ అవగాహన సదస్సు...



**ప్రజా జ్యోతి.బోధన్ జులై 3..** నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలో నర్సాపూర్ గ్రామంలో తెలంగాణ భూముల రి సర్వే భూభారతి కార్యక్రమం పై అవగాహన గ్రామసభ అవగాహన సదస్సు నిర్వహించారు తేదీ 03-07-2026 న బోధన్ మండలం నర్సాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూ భారతి -- తెలంగాణ భూముల రీ-సర్వే కార్యక్రమం పై గ్రామ సభ అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సహాయ సంచాలకులు, సర్వే మరియు భూ రికార్డుల శాఖ, నిజామాబాద్, తహసీల్దార్ బోధన్, కౌన్సిలర్లు ,శరత్ రెడ్డి, దాము మాజీ మునిసిపల్ చైర్మన్ ఎల్లం గార్లు మరియు సర్వే శాఖ అధికారులు, అధికారులు, గ్రామ కౌన్సిలర్లు, రైతులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు భూముల రీ-సర్వే యొక్క ముఖ్య ఉద్దేశాలు, భూ రికార్డుల ఖచ్చితత్వం, రైతులకు కలిగే ప్రయోజనాలు, సర్వే ప్రక్రియలో ప్రజల సహకారం మరియు ప్రభుత్వ మార్గదర్శకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు తమ భూ వివరాలను సరిచూసుకొని రీ-సర్వే కార్యక్రమానికి సహకరించాలని అధికారులు సూచించారు.

## వర్షం వరమైతే రైతు ముఖంలో చిరునవ్వు రైతులు సురక్షితంగా ఉండాలని ప్రత్యేక పూజలు,...



**ప్రజా జ్యోతి బోధన్ జూన్.3..** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బోధన్ లో భక్తిశ్రద్ధలతో వరణ మహాయాగం వర్షాలు కృషి రైతులకు సురక్షితంగా ఉండాలని ప్రత్యేక యాగం పూజలు నిర్వహించారు వర్షాలు బాగా పడి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రజలు ఆయురారోగ్యంతో ఉండాలని బోధన్ పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో ధారణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉదయ్ మహారాజ్ ఆధ్వర్యంలో వరుణ మహాయాగం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు

# వనపర్తి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను
# అంగరంగ వైభవంగా నిర్వహిద్దాం

**వనపర్తి :** వనపర్తి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వచ్చే ఏడాది మార్చి నెలలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలను కనీవినీ ఎరుగని రీతిలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు.శుక్రవారం వనపర్తి వెంకటేశ్వర స్వామి ఆలయంలో దాదాపు ఏడు కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ బ్రహ్మోత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలుగా మాత్రమే కాకుండా, వనపర్తి పట్టణ ప్రతిష్టను చాటిచెప్పే 0మహోత్సవాలుగా నిలిచేలా అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.భక్తి భావం, సేవా తత్పరత కలిగిన పెద్దలు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు, ఉద్యోగస్తులు, అధికారులు, అనధికారులు, యువత, మహిళలు సహా ప్రతి ఒక్కరూ ఈ మహోత్సవాల్లో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ముఖ్య ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు హాజరయ్యే అవకాశముందని ఎమ్మెల్యే తెలిపారు.ఇప్పటికే ఆలయ అభివృద్ధి కోసం రూ.6 కోట్లకు పైగా నిధులతో వివిధ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు.వచ్చే మార్చిలో బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో మనకు ఇంకా సుమారు ఏడు నెలల సమయం ఉన్నందున ప్రతి నెలా ఒక సమీక్షా సమావేశం నిర్వహిస్తూ, కార్యక్రమాలను దశలవారీగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.బ్రహ్మోత్సవాల నిర్వహణకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, గతంలో ఎన్నడూ లేని



విధంగా "నా భూతో న భవిష్యత్" అన్న స్థాయిలో ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిద్దామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు.భక్తి, సంప్రదాయం, సంస్కృతి, సామూహిక సేవా భావాలకు ప్రతీకగా నిలిచే ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త రఘునాథచార్యులు, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కదిరే రాములు, పట్టణ కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమం, సాధికారతకు కేంద్రం పెద్దపీట

**బండి సంజయ్**

**మహిళల స్వావలంభనే సర్కార్ ధ్యేయం**

**-డాక్టర్ కవ్వంపల్లి**

**కరీంనగర్ :** మహిళా సంక్షేమం, ఆర్థికాభివృద్ధి సాధికారతకు మోదీ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని మహిళా ప్రాంగణంలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి కేంద్రం పాటుపడుతోందని, ఉజ్వల పథకంలో భాగంగా 11 కోట్ల గ్యాస్ కనెక్షన్లు మహిళలకు ఇచ్చామని చెప్పారు. త్వరలో మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు తీసుకు వస్తామన్నారు. స్వయం ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా మహిళలకు విడుతల వారీగా ఆటోలు ఇప్పించే ప్రయత్నం చేస్తున్నట్టు కేంద్ర మంత్రి చెప్పారు. గూడ్స్ ఆటోలు మన కరీంనగర్ లో మాత్రమే నడుస్తున్నాయని, వీటికి మరింత డిమాండ్ పెరిగే అవకాశాలున్నాయన్నారు. అన్నిరంగాల్లో మహిళలను ప్రోత్సహించే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు మంచి చేయాలని చూస్తుందని, అయితే గత పాలకులు మాత్రం ఇందుకు భిన్నంగా పని చేశారని, గత పాలకులకు మహిళలను ప్రోత్సహించాలన్న సోయి లేకుండా పోయిందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 20 వేల మంది విద్యార్థులకు సైకిళ్లు కొని ఇవ్వడమే కాకుండా పదో తరగతి చదివిన విద్యార్థులకు పరీక్ష ఫీజులు కట్టిన విషయాన్ని బండి సంజయ్ కుమార్ గుర్తు చేశారు.



మహిళల స్వావలంభనే సర్కార్ ధ్యేయం : డాక్టర్ కవ్వంపల్లిఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎవరిపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించేలా మహిళలను తీర్చిదద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని చెప్పారు. మహిళా సంఘాలకు రూ.10లక్షల రుణంతో పాటు ఇన్సూరెన్స్ కల్పిస్తున్నామని డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. మహిళల్లో కష్టపడే తత్వం మెండుగా ఉండటం వల్ల ప్రభుత్వ పథకాలతో వారు సత్ఫలితాలను సాధిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు,కార్యక్రమాలన్నీ మహిళా ప్రాంగణం ద్వారా ప్రవేశపెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.మహిళలను బలోపేతం చేసేలా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందిస్తున్న సహాయం, చేస్తున్న కృషి ఎంతో గొప్పదని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.7

# ఏదుల రిజర్వాయర్ ముంపు బాధితులకు
# రూ.2.34 కోట్ల చెక్కుల పంపిణీ

## 47 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.

**వనపర్తి :** వనపర్తి నియోజకవర్గంలోని ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో ముంపుకు గురైన కొంకలపల్లి గ్రామానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2 కోట్ల 34 లక్షలను మంజూరు చేసింది.ఈ మేరకు శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డినపర్తి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు సత్తి చేసిన కార్యక్రమంలో సంబంధిత లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఏదుల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి తమ పొలాలు, ఇండ్లు కోల్పోయి పునరావాస కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చిందని, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ గత పాలకులు తమ సమస్యలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తమ కష్టాలను గుర్తించి ప్రతి కుటుంబానికి నష్టపరిహారం అందజేయడం ఆనందదాయకమని, తమకు న్యాయం జరుగుతోందనే నమ్మకం కలిగిందని లబ్ధిదారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ముంపు బాధితుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు.పొలాలు, ఇండ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ముంపు బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా



నిలుస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, గోపాల్పేట ఉమ్మడి మండల మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు సత్య శీలా రెడ్డి, రేవల్లి మండల అధ్యశులు సుల్తాన్ గ్రామ సర్పంచ్ బాలనాగయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు పర్వతాలు, లోడి రఘు, ఆర్డిఓ ఎంఆర్ఓ, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం రేణిగుంట మండలం కరకంబాడి గ్రామం, తారకరామ నగరలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ లో భాగంగా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ శ్రీ కాళహస్తి ఆర్ డి ఓ భాను ప్రకాశ్ రెడ్డి తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంటింటికీ నిర్వహిస్తున్న సర్వే, ఓటర్ల వివరాల ధృవీకరణ, దరఖాస్తుల స్వీకరణ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ -2026 లో భాగంగా 2002 ఓటర్ల జాబితాలోని ఓటర్ల జాబితా కి ప్రస్తుత ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను నాణ్యమైన ఓటర్ల జాబితా తయారు చేయడమే లక్ష్యం అని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, అర్హత లేని పేర్ల తొలగింపు, మార్పులు, చేర్పులు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం మాత్రమే చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఓటరు నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా నాణ్యతతో సర్వే పూర్తి చేసి ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించి ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు బి ఎల్ ఎ లు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా పర్యటన విజయవంతం...

**ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు కి రేణిగుంటలో ఘన వీడ్కోలు?**

**రేణిగుంట :** తిరుపతి జిల్లాలో మూడు రోజుల పాటు సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన అత్యంత విజయవంతంగా ముగిసింది. జిల్లాలో పలు అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, ప్రజల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిన ముఖ్యమంత్రి ఈరోజు తిరుగుప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఆయనకు గౌరవపూర్వకంగా సాదర వీడ్కోలు పలికారు.?మన కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రగతి కోసం, ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారు. రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు ఆయన పడుతున్న తపన ప్రశంసనీయం. ఈ క్రమంలోనే, నిరంతరం ప్రజా సేవలో గడుపుతున్న ముఖ్యమంత్రి కి ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల తరఫున ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.?చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో మన శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలతో ముందుకు సాగుతున్నాము. ముఖ్యమంత్రి విజన్‌కు అనుగుణంగా శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి మేము నిరంతరం కట్టుబడి ఉంటాం.?ఈ వీడ్కోలు కార్యక్రమంలో నియోజకవర్గ ప్రముఖులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి కి ఘన వీడ్కోలు పలికారు. చంద్రబాబు పర్యటన విజయవంతం కావడం పట్ల జిల్లా అంతటా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## ఏపీని ఉక్కు రాష్ట్రంగా మారుస్తున్నాం సీఎం చంద్రబాబు నాయుడు

**చిత్తూరు :** రెండు దశాబ్దాల రాయలసీమ ప్రజల కల ఈరోజు నెరవేరిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సీమ ఖనిజ సంపద... సీమ అభివృద్ధికే వినియోగించాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని సున్నపురాళ్లపల్లిలో 'జేఎస్డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్' పనులు ప్రారంభించి నిజం చేశాం. దీనికి అనుబంధంగా 'నియో ఎనర్జీ సోలార్ క్యాప్టివ్ పవర్ ప్రాజెక్టు'కు, అలాగే విజయనగరం జిల్లాలోని 'జేఎస్డబ్ల్యూ పారిశ్రామిక పార్కు'కు కూడా శంకుస్థాపన చేసుకున్నాం. గత ప్రభుత్వంలో కేవలం శంకుస్థాపనలతో సరిపెట్టి ప్రజలను మభ్యపెడితే... మేం పనులు మొదలుపెట్టి రాయలసీమ స్టీల్ ప్లాంటుకు వాస్తవరూపం ఇస్తున్నాం. 2028 నాటికి ఉత్పత్తి లక్ష్యంగా ప్లాంట్ నిర్మాణం పనులు ఈరోజు నుంచి జరుగుతాయి. స్టీల్ ప్లాంట్ రాకతో కడపజిల్లా వేగంగా అభివృద్ధి చెందడమే కాకుండా, వేలాది మంది యువతకు ఉద్యోగాలు దక్కుతాయి. అటు విశాఖ స్టీల్ ప్లాంట్, ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్... ఇటు జేఎస్డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్తో ఆంధ్రప్రదేశ్ను ఉక్కు రాష్ట్రంగా మారుస్తున్నాని అన్నారు.

## అప్పులపై సమాధానం చెప్పాల్సింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే

**ఉపముఖ్య మంత్రి భట్టి**

**హైదరాబాద్ :** కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం అయన మీడియాతో మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల్లోనే గత ప్రభుత్వం చేసిన అప్పులకు అసలు, వడ్డీ కలిపి రూ.2,08,681 కోట్లు చెల్లించాం. అదే సమయంలో ఉద్యోగుల జీతాలు, రైతు భరోసా, సంక్షేమ పథకాలు నిరంతరంగా అమలు చేస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను స్థిరపరిచాం. అధిక వడ్డీ అప్పులను డెట్ రీస్ట్రక్చరింగ్ ద్వారా పునర్వ్యవస్థీకరించి, 2031-32 వరకు చెల్లించాల్సిన రూ.34,058 కోట్ల భారాన్ని రూ.11,915 కోట్లకు తగ్గించాం. దీంతో రాష్ట్ర ఖజానాకు రూ.22,142 కోట్ల ఆదా కలిగిందని అన్నారు. ప్రజల డబ్బును కాపాడుతూ, బాధ్యతాయుత ఆర్థిక నిర్వహణతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నాం. పదేళ్ల పాలనలో రాష్ట్రంపై చేసిన అప్పులపై సమాధానం చెప్పాల్సింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే అని అన్నారు. ఎఫ్ఆర్ బీఎం రుణాలు, ప్రభుత్వ హామీతో కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న రుణాలు, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు, డిస్కంలు తదితర సంస్థలకు పెండింగ్లు కలిపి రాష్ట్రంపై రూ.8,21,651 కోట్ల భారం మోపింది వాస్తవం కాదా? ఈ లెక్కలన్నీ అధికారిక రికార్డుల్లో ఉన్నాయి. అసెంబ్లీలో వైట్ పేపర్ సమర్పించి ప్రజల ముందుంచాం. వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నాల కంటే ప్రజలకు నిజాలు చెప్పే బాధ్యత మాజీ ప్రభుత్వానిదే నని అయన అన్నారు.

## తప్పిపోయిన బాలుడిని గంటలోనే గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన 2-టౌన్ పోలీసులు

**మహబూబ్ నగర్ :** మహబూబ్నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్, లో 9 వ తరగతి చదువుతున్న సాయి సుధీర్ (14), తండ్రి: అశోక్, నివాసం: అభంగపట్నం, కోయిల్కొండ మండలం, మహబూబ్నగర్, తేది 02-07-2026 ఉదయం స్కూల్ నుండి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడు. బాలుడి తల్లి మ్యాన్రే లావణ్య తన కుమారుడు కనిపించడం లేదని తేది 02-07-2026 రాత్రి 8:15 గంటలకు మహబూబ్నగర్ 2-టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.తల్లిదండ్రుల ఫిర్యాదు అందుకున్న వెంటనే 2-టౌన్ పోలీసులు అప్రమత్తమై, పోలీసులు సేకరించిన సీసీ కెమెరా ఫుటేజ్ ను క్షుణ్ణంగా పరిశీలించి బాలుడి కదలికలను గుర్తించారు. సీసీ కెమెరాల ఆధారంగా బాలుడి ఆచూకీ తెలుసుకున్న పోలీసులు, 2-టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్ర సత్యం చౌరస్తా వద్ద బాలుడు కూర్చుని ఉండగా గుర్తించి, సురక్షితంగా పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. అనంతరం తల్లిదండ్రులను పిలిపించి బాలుడిని వారికి అప్పగించారు.



# మోదీ 3 దేశాల టూర్ ఖరారు

ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 6 నుంచి 11 వరకు ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో పర్యటించనున్నారు. ఈ 3 దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే దిశగా మోదీ ఈ పర్యటన చేయనున్నారని విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శుక్రవారం వెల్లడించింది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ మొదట ఇండోనేషియాను సందర్శిస్తారు. ఆ తర్వాత ఆస్ట్రేలియాకు ప్రయాణమవుతారు. అక్కడ ఆయన ప్రధాన అధికారిక కార్యక్రమాలు మెల్‌బోర్న్‌లో జరుగుతాయి. అనంతరం న్యూజిలాండ్‌కు వెళ్లి తన పర్యటనను ముగిస్తారని ఎంఈఏ కార్యదర్శి (ఈస్ట్) రుద్రేంద్ర టాండన్ తెలిపారు.



**40 ఏళ్లలో మొదటిసారి**

ప్రధాని మోదీ న్యూజిలాండ్ పర్యటన ఎంతో ప్రత్యేకమైనది. దాదాపు 40 సంవత్సరాల తర్వాత ఒక భారత ప్రధాన మంత్రి ఆ దేశంలో పర్యటించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. వచ్చేవారం ప్రధాని మోదీ న్యూజిలాండ్‌లో తన మొదటి అధికారిక పర్యటన చేయనున్నట్లు ఆ దేశ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ ఈ రోజు ఉదయం అధికారికంగా ప్రకటించారు. "భారత ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే వారం న్యూజిలాండ్‌లో తన మొదటి అధికారిక పర్యటన చేయనున్నారని ప్రకటించడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను" అని లక్సన్ తన సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అయితే ఈ పర్యటన గురించి కచ్చితమైన తేదీలను ఆయన వెల్లడించలేదు. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం ఒకటి అని కొనియాడిన లక్సన్, న్యూజిలాండ్ ఆర్థిక శ్రేయస్సుకు భారత్ ఎంతో కీలకమైనదని స్పష్టం చేశారు. "ఏప్రిల్‌లో కుదిరిన 'న్యూజిలాండ్-ఇండియా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్' (ఎఫ్‌టీఏ) ద్వారా ఇరుదేశాల మధ్య సంబంధాలను మేము తదుపరి స్థాయికి తీసుకెళ్తున్నాం. ఇది న్యూజిలాండ్?కు మరిన్ని ఉద్యోగాలను, అధిక ఎగుమతులను, బలమైన ఆర్థిక వృద్ధిని అందిస్తుంది" అని పేర్కొన్నారు. ఈ ఒప్పందం కొత్త అవకాశాలను తెరుస్తుందని, న్యూజిలాండ్ వస్తు, సేవలకు 1.4 బిలియన్ల (140 కోట్ల) జనాభా కలిగిన భారీ మార్కెట్‌ను అందుబాటులోకి తెస్తుందని లక్సన్ అన్నారు. ఇది కివి (న్యూజిలాండ్) సమాజంలోకి మరింత ఆదాయాన్ని తీసుకువస్తుందని చెప్పారు. అంతేకాదు ఉద్యోగాలను సృష్టిస్తుందని, వేతనాలను పెంచుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, న్యూజిలాండ్‌ల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంపొందించడానికి, పెట్టుబడులను ప్రోత్సహించడానికి ఈ సంవత్సరం ప్రారంభంలోనే భారత్?, న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై సంతకాలు చేశాయి.

**ఇండోనేషియా పర్యటన**

నివేదికల ప్రకారం, భారతదేశంలో ప్రజల జీవితాలను, జీవనోపాధిని మార్చడంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) సాధించిన విజయాన్ని చూసి, ఆ రంగంలో భారత్‌తో భాగస్వామ్యం పట్ల ఇండోనేషియా చాలా ఆసక్తి కనబరుస్తోంది. ఇందులో భాగంగానే, 2026 జూన్ 7న దిల్లీలో 8వ ఇండియా-ఇండోనేషియా జాయింట్ కమిషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భారత విదేశాంగ మంత్రి (ఈఏఎం) ఎస్.జైశంకర్, ఇండోనేషియా విదేశాంగ మంత్రి సుగియోనో సంయుక్తంగా అధ్యక్షత వహించారు.

**ఆస్ట్రేలియా పర్యటన**

ఇక మోదీ తన ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా, ఇరుదేశాల మధ్య ఉన్న సన్నిహిత వ్యూహాత్మక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఇటీవలే మే 26న దిల్లీలో జరిగిన 'ఫారిన్ మినిస్టర్స్? ఫ్రేమ్‌వర్క్ డైలాగ్' (ఎఫ్ఎంఎఫ్‌డీ) సందర్భంగా విదేశాంగ మంత్రి జైశంకర్ తన ఆస్ట్రేలియా కౌంటర్ పార్ట్ పెన్నీ వాంగ్‌తో సమావేశం కావడం గమనార్హం. ఈ పర్యటనలో అత్యంత ముఖ్యమైన ఘట్టంగా జులై 9న మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో జరగనున్న 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' అనే భారీ కమ్యూనిటీ ఈవెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. ఆస్ట్రేలియా ఇండియా ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం, విక్టోరియా రాష్ట్ర చరిత్రలోనే భారత్-ఆస్ట్రేలియా కమ్యూనిటీల మధ్య జరిగిన అతిపెద్ద సమ్మేళనాలలో ఒకటిగా నిలవనుందని అంచనా.

# తీరందాటిన నైరుతి రుతుపవనాలు

నైరుతి రుతుపవనాలు పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాలు తప్ప దేశంలోని దాదాపు అన్ని ప్రాంతాలకు విస్తరించాయి. వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తాజా అల్పపీడన ప్రభావంతోపాటు, ఇతర వాతావరణ పరిస్థితుల వల్ల రానున్న వారం రోజుల్లో దేశవ్యాప్తంగా, అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. సున్నితమైన ప్రాంతాల్లో వరదలు, కొండచరియలు విరిగిపడడం, ఉరుములతో కూడిన గాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది.



**ఏపీ, తెలంగాణలో విస్తారంగా వర్షాలు**

ఐఎండీ ప్రకారం, ప్రస్తుతం దక్షిణ భారతదేశంలో నైరుతి రుతుపవనాలు చురుకుగా కొనసాగుతున్నాయి. కేరళ, కర్ణాటక, తెలంగాణ, తీరప్రాంత ఆంధ్రప్రదేశ్?, తమిళనాడు, పుదుచ్చేరి, రాయలసీమ ప్రాంతాల్లో రానున్న వారం రోజుల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయి. కేరళ, కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తాయి. తెలంగాణ, రాయలసీమలో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

**మత్స్యకారులకు హై అలర్ట్**

బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో గంటకు 45-55 కి.మీ వేగంతో, గరిష్ఠంగా 65 కి.మీ వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. అందువల్ల గుజరాత్, కొంకణ్, గోవా, కర్ణాటక, కేరళ, లక్షద్వీప్, ఒడిశా, బంగాల్, ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని ఐఎండీ హెచ్చరించింది. తీరప్రాంత ప్రజలు అధికారుల హెచ్చరికలను నిరంతరం గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. ఈ వర్షాలు ఎండ వేడి నుంచి ఉపశమనం కలిగించి వ్యవసాయ పనులకు ఊతం ఇచ్చినప్పటికీ, సున్నితమైన ప్రాంతాల్లో వరదలు, ప్రకృతి విపత్తులకు దారితీసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

**వరదలు వచ్చే ఛాన్స్?!**

రానున్న రెండు మూడు రోజుల్లో రాజస్థాన్, గుజరాత్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఉత్తర అరేబియా సముద్రంలోకి రుతుపవనాలు మరింత ముందుకు సాగడానికి అనుకూల వాతావరణ పరిస్థితులు ఉన్నాయని తెలిపింది. ఇక వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతం కావడం, చురుకైన రుతుపవన ద్రోణి, బహుళ చక్రవాత చలనాలు, పశ్చిమతీరం వెంబడి నిరంతర తీరప్రాంత ద్రోణి వల్ల దేశం మొత్తం వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ వర్షాలు నేలలోని తేమను పెంచి ఖరీఫ్? పంటల సాగుకు మేలు చేస్తాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా కురిసే భారీ వర్షాల వల్ల వరదలు, కొండచరియలు విరిగిపడడం, పంటకు నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలు, ముఖ్యంగా ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్?, పశ్చిమ కనుమల వంటి కొండ ప్రాంతాల్లో వరదలు, నీరు నిలిచిపోవడం, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని ఐఎండీ హెచ్చరించింది. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ శాఖ మార్గదర్శకాలను పాటించాలని సూచించింది. పశ్చిమ భారతదేశంలో అంటే గుజరాత్?, కొంకణ్?, గోవా, మధ్య మహారాష్ట్ర, సౌరాష్ట్ర ҫ కచ్? ప్రాంతాల్లో జులై 3 నుంచి 5 మధ్య కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కనుక హఠాత్తుగా వరదలు వచ్చే ప్రమాదం ఉందని ఐఎండీ హెచ్చరించింది.

**ఆరెంజ్ అలెర్ట్ జారీ**

దిల్లీ, పంజాబ్, హరియాణా, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లో రానున్న కొద్ది రోజుల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులతోపాటు గంటకు 40-60 కి.మీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీయవచ్చు. నైనిటాల్?, బాగేశ్వర్? వంటి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముంది. అందుకే ఉత్తరాఖండ్?కు ఆరెంజ్ అలర్ట్? జారీ చేశారు. ఇక మధ్యప్రదేశ్?, ఛత్తీస్?గఢ్?, విదర్భల్లో కూడా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిచే అవకాశం ఉందని అంచనా. అందుకే లోతట్టు, వరద ముప్పు ఉన్న ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. బంగాల్, ఝార్ఖండ్, బిహార్, సిక్కిం, అసోం, మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్?, మణిపూర్?, మిజోరం, త్రిపురల్లో కూడా విస్తారంగా, అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయి. ఎక్కువ కాలం వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి వరదలు రావడం, కొండచరియం విరిగిపడడం, రవాణాకు అంతరాయం కలగవచ్చని ఐఎండీ హెచ్చరించింది.

**వర్షాలు పడుతున్నా వేడి, ఉక్కపోత ఎందుకు?**


నైరుతి రుతుపవనాలు దేశంలోని మెజారిటీ ప్రాంతాలకు చేరినప్పటికీ, అనేక ప్రాంతాల్లో ఇంకా వేడి, ఉక్కపోత ఉన్నాయి. పర్యావరణ శాస్త్రవేత్త హిష్మీ హుస్సేన్ ప్రకారం, కేవలం వర్షపాతం ఒక్కటే ఉష్ణోగ్రతలను తగ్గించదు. హ్యూమిడిటీ ప్రభావం కూడా ఉంటుంది. అందుకే కొన్ని ప్రాంతాల్లో వేడి, ఉక్కపోత ఉంది. నైరుతి రుతుపవనాలు అరేబియా సముద్రం, బంగాళాఖాతం నుంచ తేమను మోసుకొస్తాయి. కొద్దిసేపు వర్షం కురిసిన తర్వాత మళ్లీ ఎండ రావడం వల్ల తడి నేల వేడెక్కి ఆవిరి శాతం పెరుగుతుంది. అదే సమయంలో, రాత్రిపూట మేఘావృతమైన వాతావరణం, భూమి ఉపరితలం వద్ద వేడిని అడ్డుకోవడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గవు. దీనివల్ల వాతావరణం మరింత ఉక్కపోతగా మారుతుంది. ఈ తేమతో కూడిన గాలి అల్పపీడనాలు, చక్రవాత చలనాలు లేదా తీవ్రమైన భూఉపరితల ఉష్ణోగ్రతల వంటి వాతావరణ వ్యవస్థల ద్వారా పైకి లేచినప్పుడు మాత్రమే వర్షం కురుస్తుంది. ఈ వ్యవస్థలు బలహీనంగా ఉన్నప్పుడు తేమతో కూడిన గాలి పైకి లేవకుండా ఉపరితలం వద్దే నిలిచిపోతుంది. ఫలితంగా వర్షాలు పడినా కూడా ఉక్కపోతగా ఉంటుంది.

## వారసత్వ సంపద మీ సొత్తు కాదు..



ప్రపంచ వారసత్వ ప్రదేశమైన తక్షశిలలోని రెండు చారిత్రక కట్టడాల వద్ద పాకిస్థాన్ చేపట్టిన పునర్నిర్మాణ పనులపై తీవ్ర దుమారం రేగింది. ఈ వ్యవహారంపై ఐక్యరాజ్యసమితి సాంస్కృతిక విభాగం (యునెస్కో) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా, భారత్ కూడా ఘాటుగా స్పందించింది. ఈ అంశంపై న్యూఢిల్లీలో విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. వారసత్వ సంపద, ముఖ్యంగా యునెస్కో గుర్తించిన ప్రదేశాలు ఏ ఒక్క వ్యక్తికి లేదా దేశానికి చెందినవి కావని స్పష్టం చేశారు. "అవి మొత్తం ప్రపంచానికి చెందినవి. మన వారసత్వాన్ని కాపాడుకోవడం, పరిరక్షించడం అందరి సమిష్టి బాధ్యత" అని ఆయన అన్నారు. పురావస్తు కట్టడాల పరిరక్షణ నియమాలను పాకిస్థాన్ ఉల్లంఘిస్తోందన్న నివేదికలపై ఆయన ఈ విధంగా స్పందించారు. పాకిస్థాన్‌లోని ప్రముఖ పత్రిక 'డాన్' కథనం ప్రకారం, తక్షశిలలోని కట్టడాల సమగ్రతను దెబ్బతీసేలా ఉన్న పునర్నిర్మాణ పనులను వెంటనే వెనక్కి తీసుకోవాలని యునెస్కో పాక్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. లేనిపక్షంలో ఆ ప్రదేశాలను 'ప్రమాదకర జాబితా'లో చేర్చుతామని హెచ్చరించింది. అంతేకాకుండా, అనవసరమైన జోక్యం కారణంగా తక్షశిలను ప్రపంచ వారసత్వ జాబితా నుంచి తొలగించడానికి కూడా వెనుకాడబోమని యునెస్కో స్పష్టం చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. తక్షశిలలోని మొహ్రా మొరాదు, సిర్కాప్‌లో పంజాబ్ పురావస్తు శాఖ చేపట్టిన పనులపై సమాచారం, చిత్రాలను మూడో పక్షం పారిస్‌లోని పాక్ శాశ్వత ప్రతినిధికి పంపడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై జూన్ 12న యునెస్కో, పాక్ పురావస్తు శాఖ అధికారులు సంయుక్తంగా తక్షశిలను సందర్శించారు. నిర్మాణాలకు ముందు, తర్వాత తీసిన ఫొటోలు, వినియోగించిన మెటీరియల్‌పై ల్యాబ్ రిపోర్టులు సమర్పించాలని యునెస్కో కోరింది. ప్రపంచ వారసత్వ కట్టడాల పునరుద్ధరణలో సిమెంట్ వాడటం యునెస్కో నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని నిపుణులు చెబుతున్నారు. ఈ వివాదం కారణంగా ప్రపంచ వారసత్వ జాబితాలో మరో 24 ప్రదేశాలను చేర్చాలన్న పాకిస్థాన్ ప్రయత్నాలకు ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది.

## పాకిస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం



పాకిస్థాన్‌లో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోతైన లోయలో పడిపోవడంతో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సుల సరిహద్దులోని షెరనీ జిల్లాలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న ఈ ప్రయాణికుల బస్సు, దానా సర్ ప్రాంతంలోని పర్వత రహదారిపై ప్రయాణిస్తుండగా ఉదయం 8 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. బస్సులో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం, బ్రేకులు విఫలం కావడం వల్లే ఈ ఘోరం జరిగిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రమాదకరమైన మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు ఒక్కసారిగా లోయలోకి దూసుకెళ్లింది. ప్రారంభంలో ఈ బస్సు 36 మంది ప్రయాణికులతో బయలుదేరినప్పటికీ, మార్గమధ్యంలో మొరాయించిన మరో వాహనంలోని ప్రయాణికులను కూడా ఎక్కించుకోవడంతో మొత్తం ప్రయాణికుల సంఖ్య 48కి చేరింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే '1122' అత్యవసర సిబ్బంది, స్థానిక అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని జోబ్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘోర ప్రమాదంపై బలూచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్తీ ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించగా, పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఉగ్రవాద నిర్మూలనకు ప్రపంచ దేశాలు సహకరించాలి

సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌పై భారత్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఉగ్రవాద కార్యకలాపాలకు శాశ్వతంగా మద్దతు నిలిపివేసే వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని భారత్ పునరుద్ఘాటించింది. అదే సమయంలో అఫ్గానిస్థాన్‌పై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడుల్ని కూడా తీవ్రంగా ఖండించింది. ఆ దాడుల్లో మహిళలు, చిన్నారులు సహా అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆందోళనకరం అని పేర్కొంది. దిల్లీలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ విషయాల్ని వెల్లడించారు. సింధు జలాల ఒప్పందంపై భారత వైఖరిలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు.

'పాకిస్థాన్ నిరంతరం సరిహద్దు దాటి ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోంది. అందుకే సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసింది. పాకిస్థాన్ నమ్మదగిన రీతిలో, శాశ్వతంగా ఉగ్రవాదానికి మద్దతు పూర్తిగా విరమించుకోవాలి. అప్పటి వరకు మా వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదు' అని జైస్వాల్ తెలిపారు. ఇటీవల భారత్- జపాన్ ప్రధానుల సమావేశంలో కూడా ఉగ్రవాదంపై ఇరు దేశాలు ఒకే స్వరంతో స్పందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, జపాన్ ప్రధాని సనాయే తకైచి సమావేశం అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో పాకిస్థాన్ నుంచి పుట్టుకొస్తున్న సరిహద్దు ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు.

ఆ ప్రకటనలో ఐక్యరాజ్యసమితి నిషేధిత ఉగ్రసంస్థలైన లష్కరే తోయిబా (హమ), జైషే మహ్మద్ (జీవవీ), అల్ ఖైదా, ఐసిస్ వంటి సంస్థలపై ప్రపంచ దేశాలు సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే స్థావరాల్ని పూర్తిగా నిర్మూలించడం, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చే వ్యవస్థల్ని ధ్వంసం చేయడం, సరిహద్దుల మీదుగా ఉగ్రవాదుల రాకపోకల్ని పూర్తిగా అడ్డుకోవాలని భారత్- జపాన్ పేర్కొన్నాయి.

**అఫ్గానిస్థాన్‌కు భారత్ సాయం**

ఇదే సందర్భంగా అఫ్గానిస్థాన్‌పై పాకిస్థాన్ ఇటీవల జరిపిన వైమానిక దాడులపై కూడా భారత్ స్పందించింది. మహిళలు, చిన్నారులతోపాటు పలువురు అమాయక పౌరులు మరణించడం బాధాకరమని జైస్వాల్ తెలిపారు. 'పాకిస్థాన్ వైమానిక దాడుల్ని భారత్ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. అఫ్గానిస్థాన్ సమగ్రత, సార్వభౌమాధికారానికి భారత్ ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుంది' అని ఆయన పేర్కొన్నారు. అఫ్గానిస్థాన్ ప్రజలకు భారత్ అందిస్తున్న మానవతా సహాయం కొనసాగుతుందని కూడా ఆయన వెల్లడించారు.




మందులు, వైద్య సహాయం, అభివృద్ధి ప్రాజెక్టుల ద్వారా అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల పాకిస్థాన్ సైన్యం అఫ్గానిస్థాన్‌లోని పక్తియా, పక్తికా, కునార్ ప్రావిన్సులపై సరిహద్దు దాటి వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో భారీ ప్రాణనష్టం సంభవించినట్లు తాలిబాన్ నేతృత్వంలోని అఫ్గాన్ ప్రభుత్వం వెల్లడించింది. తాలిబాన్ ప్రభుత్వ డిప్యూటీ అధికార ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపిన వివరాల ప్రకారం, ఆ దాడుల్లో 36 మంది పౌరులు మరణించారు. ఇందులో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. మరో 163 మంది గాయపడ్డారు. 3 నివాస గృహాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని ఆయన వెల్లడించారు.

**పాకిస్థాన్ అక్కసు**

మరోవైపు సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో ఉక్కిరిబిక్కిర వుతున్న పాకిస్థాన్ తమ అక్కసు వెళ్లగక్కుతోంది. పాక్‌కు కేటాయించిన నీటిని అడ్డుకునేందుకు లేదా నిలిపివేసేందుకు ఏమైనా ప్రయత్నం చేస్తే అది తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని పీపీపీ ఛైర్మన్ భిలావల్ భుట్టో ఇటీవల వ్యాఖ్యలు చేశారు. నీటిని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించొద్దని అన్నారు.

భారత్ నిర్ణయాన్ని పాకిస్థాన్ ఏకపక్ష చర్య అని, అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధం అని వాదిస్తోంది. పరస్పర చర్యల ద్వారానే సమస్యల్ని పరిష్కరించుకోవాలని పాక్ నాయకులు అభ్యర్థిస్తున్నారు. మరోవైపు సింధు జలాల్లో పాకిస్థాన్ వాటా తీసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ దేశ మంత్రి ముసాదిక్ మాలిక్ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే ఎంఈఏ దీనిపై స్పందించింది.

## కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుకు లేఖ రాస్తున్న..

# రాత పూర్వకంగా జావాబివ్వాలి

**హైదరాబాద్ :** నేను నా మాటకు కట్టుబడి ఉన్నాను ఈ రోజు కి కూడా ..ఆపరేషన్ సక్సెస్ , పేషంట్ డెడ్ అన్నట్లు బీఆర్ఎస్ తీరు ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం అయన మీడియాతో మాట్లాడారు. తాము చేసిన అప్పులు మూడు లక్షల పదిహేడు వేల పదిహేను కోట్లు అని ఒక సారి, మూడు లక్షల 85,340 కోట్లు మాత్రమే అని మరో సారి కేటీఆర్ చెప్పాడు. 4 లక్షల 26 వేల 99 కోట్ల అప్పు అని ఒక సారి,4 లక్షల 17 వేల 496 మాత్రమే అని మరోసారి హరీష్ రావు చెప్పాడు. హరీష్ రావు, కేటీఆర్ అసెంబ్లీలో మాట్లాడిన దానికి కట్టుబడి ఉన్నారా. నా మాటకు కట్టుబడి ఉన్నా.. రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నా. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుకు లేఖ రాస్తున్న.. రాత పూర్వకంగా సమాధానం ఇవ్వాలి. వాట్సాప్ ,మెయిల్ , స్పీడ్ పోస్ట్ ద్వారా ఈ లేఖ ను సీల్డ్ కవర్ లో పంపుతా. నేను చెప్పినదానికి కట్టుబడి ఉన్నా.. మంత్రి పదవి, ఎమ్మెల్యే పదవి రాజీనామా చేస్తానని అన్నారు. మీరు చెప్పింది అబద్ధం అయితే వాళ్లు ఏం చేస్తారో చెప్పాలి.. రాత పూర్వకంగా చెప్పాలి. ఏదో మాట్లాడి అసలు దానికి జవాబు చెప్పకుండా తప్పుదారి పట్టిస్తున్నారు. అప్పులు మూడు రకాలుగా ఉంటాయి. బీఆర్ఎస్ హయాంలో అప్పులు, బకాయిలు కలిపి 8,21,651 కోట్ల అప్పులు చేశారు. కార్పొరేషన్లు తెచ్చిన అప్పులతో మాకు సంబంధం లేదు, మేం తేలేదని చెపుతున్నారు.మీరు అప్పులు తేకపోతే ప్రభుత్వ ఖజానా నుంచి ఎందుకు చెల్లించారు. కాళేశ్వరం, పాలమూరు కోసం అప్పులు తెస్తే వాటిని రైతులతో కట్టిస్తారా? మిషన్ భగీరథ పేరుతో తెచ్చిన అప్పులు ఎవరు కడతారు..?



మంచి నీళ్లు తాగుతున్న ప్రజలతో కట్టిస్తారా..? కేసీఆర్ అసెంబ్లీ కి రావడం లేదు.. కనీసం మీడియా ను పిలిచి కేసీఆర్ మాట్లాడాలి. 5 గంటలకు నేను ప్రెస్ క్లబ్ కు వస్తా.. అక్కడైనా చర్చకు సిద్ధం. రుజువు చేయపోతే ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తారా.. పార్టీని కేసీఆర్ రద్దు చేస్తారా.. సమాధానం తీసుకుని రావాలి. నేను రాజీనామాకు సిద్ధయని అన్నారు. మిస్టర్ హరీష్ రావు, కేటీఆర్.. ఆనాడు పాలమూరు పౌరుషం , చీము ,నెత్తురు ఉండబట్టే మంత్రి పదవికి రాజీనామా చేశా. కుడి భుజం, ఎడమ భుజం అని చెప్పుకున్న మహబూబ్ నగర్ లో ఒక్క సీటు తేలేకపోయారు. నేను రాజీనామా చేశాకే జిల్లాలో 6 సీట్లు బీఆర్ఎస్ కు వచ్చాయి. నా రాజీనామా ప్రభావం రాష్ట్రమంతా ఉంది. నేను మాటకు కట్టుబడి ఉండే వ్యక్తిని. సిగ్గుతప్పిన మాటలు మాట్లాడుకుంటు నాకు పౌరుషం లేదని అంటున్నారు. హరీష్ రావు వస్తానని అన్నాడు కాబట్టే అమరవీరుల స్థూపం వద్దకు వస్తానని చెప్పాను. తెలంగాణ భవన్ కు రాలేదన్న వంక చూపించి విమర్శిస్తున్నారు. నేను అబద్దాలు చెప్పను.. నా ఆత్మగౌరవాన్ని ప్రశ్నించలేరు. ఆత్మ గౌరవం కోసం ప్రభుత్వ ఉద్యోగానికి నేను గతంలో రాజీనామా చేశాను. ఉద్యోగానికి వెళ్లకుండా ఊరు వెళ్లి వ్యవసాయం చేసుకున్నాను. మీ లాగా అడ్డగోలుగా సంపాదించలేదు. అడ్డగోలు మాటలు మాట్లాడి ఆరోపణలు చేస్తే కబర్దార్. పాలమూరు పౌరుషమా, కల్వకుంట్ల పౌరుషమా, తన్నీరు పౌరుషమో చెప్పాలి. నేను తోకముడిచేవాన్నీ కాదు. నాకు పదవులు ముఖ్యం కాదు.. ఆత్మగౌరవం ముఖ్యం. నా సవాల్ కు కట్టుబడి ఉన్నా. మీ పౌరుషం, రోషం, పరమితి ఏమిటో దమ్ము ధైర్యం ఉంటే చెప్పాలి. కూట్లో రాయి తీయలేనోడు,ఏట్లో రాయి తీస్తా అన్నట్లుగా కేటీఆర్, హరీష్ రావు తీరు ఉంది.. ఎన్నికల ముందు అవుటర్ రింగ్ రో?డ్డు ను అమ్మి రైతు బంధు కింద 5,800 కోట్లు మాత్రమే చెల్లించారని అన్నారు.

# ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కట్టు దిట్టంగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నిబంధనలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్లపై కఠిన చర్యలు**

**గోదావరిఖని:** పెద్దపెల్లిజిల్లాలోని గోదావరిఖనిలోని హోటళు ,, రెస్టారెంట్లలో ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆహార పదార్థాల నిల్వ, తయారీ, పరిశుభ్రత, వడ్డింపు వంటి అన్ని అంశాల్లో ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హోటళ్లు, రెస్టారెంట్లలో పనిచేసే సిబ్బందికి ఆహార భద్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, వినియోగదారుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లను తాత్కాలికంగా మూసివేసి, అవసరమైన లోపాలను సరిదిద్దిన అనంతరం మాత్రమే తిరిగి నిర్వహణకు అనుమతులు ఇస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు.మే 29న మంథని మార్కెట్ ప్రాంతంలోని శ్రీ సాయి ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ మెస్, జూన్ 13న గోదావరిఖనిలోని డెస్టినేషన్ రెస్టారెంట్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో అపరిశుభ్రత, నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి ఆయా రెస్టారెంట్లను తాత్కాలికంగా మూసివేసినట్లు తెలిపారు. తదనంతరం ఆయా సంస్థల నిర్వాహకులు పరిశుభ్రత, ఆహార భద్రత ప్రమాణాలకు అనుగుణంగా అవసరమైన మార్పులు చేపట్టడంతో, ఫుడ్ సేఫ్టీ అధికారుల పునఃపరిశీలన అనంతరం శ్రీ సాయి ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ మెస్కు జూన్ 4న, డెస్టినేషన్ రెస్టారెంట్కు జూన్ 30న తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేందుకు అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ఇతర హోటళ్లు, రెస్టారెంట్లలో కూడా ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ఎక్కడైనా అపరిశుభ్రత లేదా నిబంధనల ఉల్లంఘన గుర్తించిన వెంటనే సంబంధిత సంస్థలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. హోటల్, రెస్టారెంట్ నిర్వాహకులు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తూచా తప్పకుండా పాటించి ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారాన్ని



అందించాలని జిల్లా కలెక్టర్ ప్రకటన లో పేర్కొన్నారు.

## మూడు విండోలకు కొత్త పాలకవర్గాలు

## నియామకపు ఉత్తర్వులు జారీ

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని మానకొండూర్, తాడికల్, మెట్ పల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘాలకు నూతనంగా చైర్మన్లు నియామకయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె.సురేంద్ర మోహన్ ఉత్వర్వులు జారీ చేశారు. మానకొండూర్ "విండో" చైర్మన్ నాగిశెట్టి రాజయ్యమానకొండూర్ సింగిల్ విండో చైర్మన్ గా కొండపలకల గ్రామానికి చెందిన నాగిశెట్టి రాజయ్య, డైరెక్టర్లుగా ఏనుగుల చొక్కారెడ్డి(సదాశివపల్లి), కత్తెర్ల రాజు (అన్నారం), మంగురపు నర్సవ్వ(అన్నారం), గోని తిరుపతిగౌడ్ (చెంజర్ల), గాలి మొగిలి(చెంజర్ల), కొట్టె అంజిరెడ్డి (ఈదుల గట్టెపల్లి), ఎం.రామకృష్ణ (గంగిపల్లి), దూలం దేవేంద్ర (కొండపలకల), కొలిపాక మొగిలి(కొండపలకల), బుర్ర శ్రీకాంత్ (మద్దికుంట), కుర్ర వెంకటస్వామి (మానకొండూర్), ఏగోళపు శ్రీనివాస్ గౌడ్(ముంజంపల్లి) నియామకయ్యారు. తాడికల్ "విండో" చైర్మన్ గా కీసర సంపత్శంకరపట్నం మండలం తాడికల్ సింగిల్ విండో చైర్మన్ తాడికల్ గ్రామానికి చెందిన కీసర సంపత్, డైరెక్టర్లుగా కల్లెపల్లి రాజయ్య(కేశవపట్నం), తుమ్మేటి కొండల్ రెడ్డి (అంబాలపూర్), గీట్ల గోపాల్ రెడ్డి( ఇప్పలపల్లి), సంబు తిరుపతి(కరీంపేట్), గాజుల లస్మవ్వ(కేశవపట్నం), సుద్దాల రాజేందర్ (ముత్తారం), జనగాం రాజయ్య(తాడికల్), తిరుపతి సమ్మయ్య(తాడికల్), పింగళి జయలక్ష్మి(తాడికల్), తాళ్లపల్లి కొమురయ్య(వన్నారం), ఓదెల రాజయ్య (ఎరడపల్లి), కలకుంట్ల సత్యనారాయణ రావు (ఎరపడపల్లి) నియామకయ్యారు. మెట్ పల్లి "విండో" చైర్మన్ గా గాజుల మహేష్మెట్ పల్లి సింగిల్ విండో చైర్మన్ గా మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల మహేశ్, డైరెక్టర్లుగా పొన్నోజు సదానందం(మెట్ పల్లి), నాంపెల్లి శ్రీనివాస్ (ఆముదాలపల్లి), పెద్ది ముత్తారెడ్డి (ఆముదాలపల్లి), వంగల కృష్ణారెడ్డి (కన్నాపూర్), కాల్వ మహేందర్ రెడ్డి (కన్నాపూర్), ఉప్పుగళ్ల రాజిరెడ్డి (కొత్తగట్టు), అంబాల కోటి (కొత్తగట్టు), గాజుల నిర్మల( లింగాపూర్), బొల్లిపల్లి శ్రీనివాస్ (లింగాపూర్), అంగిడి సారయ్య( మెట్పల్లి), బొమ్మెన గట్టయ్య (మెట్పల్లి), దుబ్బాల సమ్మక్క ( మొలంగూర్) నియామకయ్యారు.

**విండోల పరపతి పెంచేలా కృషి చేయండి :**

ఎమ్మెల్యే కవ్వంపల్లి

ప్రాథమిక సహకార పరపతి సంఘాల పరపతి పెంచడంతోపాటు రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా కొత్త పాలకవర్గాలు సమిష్టిగా కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. నూతనంగా సింగిల్ విండో చైర్మన్లు నియామకమైన నాగిశెట్టి రాజయ్య, కీసర సంపత్, గాజుల మహేష్ తోపాటు డైరెక్టర్లకు అభినందనలు తెలియజేశారు. పాలకవర్గాల పదవీకాలం విజయవంతంగా సాగి, రైతు సంక్షేమం,సహకార రంగ అభివృద్ధికి విశేష సేవలందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## చేనేతలను ఆదుకున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే:

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో జరిగిన చేనేత పారిశ్రామిక, సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన పాలకవర్గాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ, చేనేత రంగాన్ని బలోపేతం చేయడం, నేత కార్మికుల కుటుంబాలకు అండగా నిలవడం విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందన్నారు. సిరిసిల్ల చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు పండుగల సందర్భంగా పంపిణీ చేసే చీరల తయారీ బాధ్యతలను అప్పటి ప్రభుత్వం వారికి అప్పగించిందని గుర్తు చేశారు.

## వీబీజీ రామ్ జీ తో కేంద్రానికి పేరుస్తుందని

## కాంగ్రెస్‌కు అక్కసు

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ :** కరీంనగర్ లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి. వీబీజీ రామ్ జీ పథకం ద్వారా పేదలకు ఎంతగానో మేలు జరగడంతోపాటు గ్రామాల్లో ఆస్తుల స్రుష్టి జరగబోతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ పథకాన్ని అమలు చేస్తే కేంద్రానికి మంచి పేరుస్తుందని అక్కసుతోనే సుప్రీంకోర్టును ఆశ్రయిం చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గమన్నారు. ఈ స్కీం అమలు రాష్ట్రానికి భారం అనిపిస్తే ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లాలే తప్ప కోర్టుకు వెళ్లి అడ్డుకోవాలనుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులు, టీచర్లకు బ్రేక్ ఫాస్ట్, పాలు, లంచ్ సౌకర్యం కల్పించడాన్ని కేంద్ర మంత్రి స్వాగతించారు. ఒకవైపు బ్రేక్ ఫాస్ట్ సౌకర్యం కల్పిస్తూనే మరోవైపు రాష్ట్రంలో ఏకంగా 10 వేల స్కూళ్లను మూసివేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడమేంటని ప్రశ్నించారు. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పాఠశాలలను మూసివేయడం దుర్మార్గమన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో బాధ్యులపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం వెనుక కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరగడమే కారణమన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఎదుగుతోందని, చాపకింద నీరుగా బలపడుతుండటంతో ఓర్వలేకి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కుమ్మక్కై బిగ్ బాస్ షోను తలపించేలా డ్రామాలాడుతున్నాయని ఎద్దేవా చేశారు. ఈ రెండు పార్టీలు అవినీతి పార్టీలేనని, అందుకే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. అందుకే తెలంగాణ ప్రజలు ఆ రెండు పార్టీలను ఎలిమినేషన్ చేసి డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. ఈరోజు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ కేఏపీపీ చంద్ర టింకు తో కలిసి కరీంనగర్ లోని 37వ డివిజన్ లో రూ.77 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. షాషామహల్ ప్రాంతంలో ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే:కరీంనగర్ లోనా 37వ డివిజన్ లో రూ.77 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది. 7వ డివిజన్ లో బీజేపీ గెలవదని చాలా మంది చెప్పారు. కానీ గెలిచి చూపించాం చంద్రను ఆశీర్వరించారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం సమస్యల్లేని డివిజన్ గా తీర్చిదిద్దుతా. మరో వారం రోజుల్లో రూ.50 కోట్ల యూడీఎఫ్ నిధులతో కరీంనగర్ లో రోడ్ల నిర్మాణ పనులను కూడా ప్రారంభించబోతున్నాం.

## ఎస్ఆర్ఆర్ అటనామస్ కళాశాల పీజీ

## సెమిస్టర్ ఫలితాల విడుదల

**కరీంనగర్ :** స్థానిక శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ అటనామస్ కళాశాల పీజీ మొదటి మూడవ సెమిస్టర్ ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ అధ్యాపకుల బృందంతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట్ల రామకృష్ణ కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ మాట్లాడుతూ పీజీ మొదటి సెమిస్టర్ లో 233 మంది పరీక్షలు రాయగా 213 మంది ఉత్తీర్ణత సాధించి 91 శాతం ఉత్తీర్ణత నమోదు చేయగా, పీజీ మూడవ సెమిస్టర్ లో 246 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 215 మంది ఉత్తీర్ణత సాధించి 87 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసినట్లు తెలియజేశారు. విద్యార్థులు వలీజీఎఏతీజీనిఇష్ట.ఇనీఎ వెబ్సైట్లో తమ ఫలితాలను చూసుకోవచ్చని తెలిపారు.

## పాఠశాల బస్సు డ్రైవర్ కోటి కు అభినందన వెల్లువ

**నరసరావుపేట :** పాఠశాల బస్సు డ్రైవర్ కోటి సమయస్ఫూర్తితో పెను ప్రమాదం తప్పింది. బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన సమయంలో డ్రైవర్ కోటి అసాధారణ సమయస్ఫూర్తిని ప్రదర్శించి, విద్యార్థులందరినీ వెంటనే సురక్షితంగా బస్సు నుంచి బయటకు తరలించారు. అనంతరం ఫైర్ ఎక్స్టింగ్విషర్లు మరియు నీటిని ఉపయోగించి మంటలను అదుపులోకి తీసుకువచ్చి ప్రశంసనీయమైన సేవలు అందించారు. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా రవాణా అధికారి సంజీవ్ కుమార్, ఎం వి ఐ కరుణాకర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఆయనతో పాటు రవాణా శాఖకు చెందిన ఇతర సిబ్బంది కూడా సంఘటన స్థలంలో పాల్గొని అవసరమైన చర్యలు చేపట్టారు.డ్రైవర్ కోటి చూపిన చాకచక్యం, ధైర్య సాహసాలతో విద్యార్థులు క్షేమంగా బయటపడటంతో అందరూ ఆయనను అభినందించారు.

## న్యాయ వ్యవస్థ లో న్యాయవాది కీలక పాత్ర

**బార్ కౌన్సిల్ సభ్యులు రఘునాథ్.**

**కరీంనగర్ :** న్యాయవ్యవస్థలో న్యాయవాది కీలకమైన పాత్ర పోషిస్తారని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు వి రఘునాథ్ పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ అధ్యక్షతన డిజిటల్ లైబ్రరీ లో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ పై సెమినార్ నిర్వహించగా ముఖ్య అతిథి గా బార్ కౌన్సిల్ సభ్యులు వి రఘునాథ్ హాజరై మాట్లాడుతూ ప్రజలకు న్యాయం అందించడంలో, రాజ్యాంగ హక్కులను కాపాడడంలో న్యాయవాదులు ముందుంటారు. విధి నిర్వహణలో భాగంగా బెదిరింపులు, దాడులు, తప్పుడు కేసులు వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్, 2026ను అమల్లోకి తీసుకువచ్చింది. ఈ చట్టం 2026 జూన్ 2 నుండి అమల్లోకి వచ్చింది. ఈ చట్టం వల్ల న్యాయవాదులు నిర్భయంగా విధులు నిర్వహించ గలరని తెలిపారు. ఈ చట్టం పై న్యాయవాదులకు అవగాహన కల్పించారు . పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ రఘునాథ్ కు హై కోర్టు లో మంచి పేరుందని, గతం లో హైదరాబాద్ బార్ అసోసియేషన్ కు అధ్యక్షులుగా పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సీనియర్,జూనియర్ న్యాయవాదులు, మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.

## 31 లక్షలతో వర్షపు నీటి పైప్‌లైన్ పనులకు శ్రీకారం

## చుట్టిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

నియోజకవర్గ ప్రజల రోడ్లు, డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు మోండా డివిజన్ లో31లక్షల 10 వేల రూపాయల అంచనా వ్యయంతో కొత్తగా వర్షపు నీటి పైప్‌లైన్ (రెయిన్ వాటర్ సీవరేజ్) నిర్మాణ పనులను శుక్రవారం భూమి పూజ చేసి ప్రారంభించారు.అల్లాడి పెంటయ్య నగర్ లో 9 లక్షల 50 వేల వ్యయంతో 200 మీటర్ల మేర పైప్‌లైన్, డొక్కాలమ్మ టెంపుల్ ప్రాంతంలో. 9 లక్షల 10 వేల వ్యయంతో 200 మీటర్ల మేర పైప్‌లైన్, కుమ్మరిగూడలో12 లక్షల 50 వేల వ్యయంతో 250 మీటర్ల మేర మొత్తం 650 మీటర్ల పొడవున పైప్‌లైన్ పనులను ఈరోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ,గత కొంతకాలంగా వర్షాలు పడినప్పుడు ఈ ప్రాంతాలలో నీరు నిలిచిపోయి స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను గుర్తించి తక్షణమే నిధులు మంజూరు చేయించామని, నిర్దేశిత కాలపరిమితిలోగా, ఎలాంటి రాజీ లేకుండా అత్యంత నాణ్యతా ప్రమాణాలతో ఈ పనులను పూర్తి చేయాలని అని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన లక్ష్యమని, దశలవారీగా అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తూ నవ కంటోన్మెంట్ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తాననిఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## రెజ్లర్‌లకు మాజీమంత్రి, తలసాని

## శ్రీనివాస్ యాదవ్ అండ

జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన రెజ్ల ర్ లకు మాజీమంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అండగా నిలిచారు. ఈ నెల 10 వ తేదీ నుండి మూడు రోజుల పాటు హర్యానా రాష్ట్రం లోని రోహ్ తక్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి వివిధ కెటగిరీలలో 10 మంది బాలికలు, 20 మంది బాలురు ఎంపికయ్యారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ రెజ్లర్ లకు ట్రాక్ లు, షూస్, పోటీలకు వెళ్ళి వచ్చేందుకు రవాణా ఛార్జీలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలలో సత్తా చాటాలని, గోల్డ్ మెడల్స్ తో తిరిగి రావాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో నే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రీడల అభివృద్ధి కి, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. వ్యాయామశాలల అభివృద్ధి కి అవసరమైన అన్ని రకాల సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను వ్యాయామశాల ల నిర్వాహకులు సన్మానించారు. తమను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు రెజ్లర్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, అధ్యక్షుడు సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అస్లాం, నసీర్ కూలకి, కాలియా, సలాం ఆమూది, కాలీద్ బామూస్, కోచ్ లు వైష్ణవి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి .

## -కూన శ్రీశైలం గౌడ్



**కరీంనగర్ :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఉన్న వజ్రాయుధమని, 18 ఏళు,, నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు.శుక్రవారం బెజ్జంకి మండలం గుగ్గిళ్ళ గ్రామంలో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ఓటరు నమోదు కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, కొత్తగా ఓటు హక్కు పొందిన యువతీయువకులు, ఇళ్లు మారిన వారు, ఇంకా ఓటరు జాబితాలో పేరు లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకొని పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. బూత్ స్థాయి అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.

**బీజేపీ కుట్రలను భగ్నం చేయాలి**

**కవ్వంపల్లి :** మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఓట్ల తొలగింపుతో అధికారంలోకి ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. తమకు వ్యతిరేకవర్గానికి చెందిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలన్నదే కుట్రలో భాగమని ఆయన పేర్కొన్నారు. బీజేపీయేతర రాష్ట్రాల్లో అధికారాన్ని పగ్గాలు చేపట్టాలనే ఉద్దేశంతోనే సర్ ప్రక్రియను చేపట్టిందని ఆయన ఆరోపించారు. అర్హులవారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగింపునకు గురికాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఎంపీడీవో కె.ప్రవీణ్, తహశీల్దార్ శ్రీకాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెట్టి రాజు, జిల్లా కార్యదర్శి అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ గుగ్గిళ్ల గ్రామశాఖ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు బైర సంతోష్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్,చెన్నారెడ్డి, రావుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు .

# బిజినెస్

## ఆ 'ఏడు' యాప్స్‌ను వెంటనే తొలగించండి.. గూగుల్, ఆపిల్‌కు కేంద్రం నోటీసులు ..!



సాంకేతిక దిగ్గజ సంస్థలైన గూగుల్, ఆపిల్ కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖ నోటీసులు పంపింది. ఎలక్ట్రానిక్ రిక్షాలు, వాహనాలకు సమస్యలు తెస్తూ.. వాటి పాలిట విలన్‌లా మారిన 'ఏడు' యాప్స్‌ను వెంటనే తొలగించాలని ఈ రెండు సంస్థలను కోరింది. ఈ-రిక్షాలు, ఎలక్ట్రానిక్ వాహనాల బ్యాటరీల పనితీరును దెబ్బతీస్తున్న ఈ యాప్స్‌ను తమ ఆండ్రాయిడ్, ఐఓఎస్ యాప్ స్టోర్ నుంచి తీసేయాలని గూగుల్, యాపిల్ కంపెనీలకు విజ్ఞప్తి చేసింది. ఈమధ్య ఎలక్ట్రానిక్ రిక్షాలు, ఈవీ వాహనాల వాడకం ఎక్కువైంది. అదే సమయంలో గూగుల్, యాపిల్‌కు సంబంధించిన యాప్స్ ఈవీ వాహనాల బ్యాటరీ వ్యవస్థను పనితీరును దెబ్బతీస్తున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయి. దాంతో, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖ గూగుల్, యాపిల్ సంస్థలకు నోటీసులు ఇచ్చింది. ఈవీ రిక్షాలు, ఈవీ వాహనాల బ్యాటరీలను అకస్మాత్తుగా ఆగిపోయేలా చేస్తున్న దీూూ-దీమీా, ాహీూా=ు దీమీా, ాూూా×Ŧ వంటి ఏడు యాప్స్‌ను వెంటనే తొలగించాలని నోటీసుల్లో పేర్కొంది. ఇటువంటి యాప్స్ సాయంతో ఈవీ వాహనదారుల ప్రమేయం, అనుమతి లేకుండానే వాహనాలను నిలిపివేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసిన ప్రభుత్వం.. తక్షణమే వీటిని తమ యాప్స్ స్టోర్, ఐఓఎస్ నుంచి తొలగించాలని కోరింది. అయితే.. ప్రభుత్వం నోటీసులపై గూగుల్, యాపిల్ సంస్థలు స్పందించాల్సి ఉంది.ల

## బీవోబీ, జీఐసీలపై ఆర్బీఐ జరిమానా



**ముంబై :** బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ), జీఐసీ హౌసింగ్ ఫైనాన్స్‌లకు రిజర్వు బ్యాంక్ గట్టి షాకిచ్చింది. న్యాయమైన విధానాల నియమావళి, కేవైసీ నిబంధనలోని కొన్ని అంశాలను పాటించకపోవడంతో బీవోబీపై రూ.63.6 లక్షలు జరిమానా విధించిన సెంట్రల్ బ్యాంక్..జీఐసీపై రూ.3.1 లక్షలు విధించింది. ఖాతాదారుడితో బీవోబీ నిర్దిష్ట రుణ ఖాతాలపై ఒప్పందం కుదుర్చుకున్న వడ్డీరేటు కంటే అధిక వడ్డీని వసూలు చేసినట్టు ఆర్బీఐ గుర్తించింది. దీంతో బీవోబీ ఈ భారీ జరిమానా విధించింది.

# రైల్వే రికార్డ్.. రైలెక్కిన 63.81 కోట్ల మంది



దేశ ఆర్థిక వృద్ధికి ఇంజిన్‌గా నిలుస్తూ భారతీయ రైల్వే జూన్ 2026లో సరకు రవాణా, ప్రయాణికుల సేవల్లో గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. అధిక సరకు లోడింగ్, పెరిగిన ప్రయాణికుల రద్దీ, ఆధునిక సేవల విస్తరణతో సౌకర్యవంతమైన ప్రయాణానికి, సరకు రావాణా వృద్ధికి మొత్తంగా ఆర్థిక వృద్ధికి రైల్వే తోడ్పడుతోంది.

**ప్రయాణికుల రద్దీలోనూ జోరు**

జూన్ 2026లో ప్రయాణికుల రద్దీ సైతం స్థిరంగా పెరిగింది. గతేడాది ఇదే నెలలో 62.37 కోట్ల మంది ప్రయాణించగా, ఈసారి 63.81 కోట్ల మంది రైళ్లలో ప్రయాణించారు. స్వల్ప, దూర ప్రయాణాలకు ప్రయాణికులను చేరవేసే నాన్--సబర్బన్ విభాగంలో 3.9 శాతం వృద్ధి నమోదైంది. ప్రయాణికుల సంఖ్య 28.90 కోట్ల నుంచి 30.04 కోట్లకు పెరిగింది. సబర్బన్ విభాగంలోనూ 0.9శాతం వృద్ధితో 33.46 కోట్ల నుంచి 33.77 కోట్లకు చేరినట్లు రైల్వే వివరించింది. ప్రీమియం రైలు సేవల విస్తరణతో భారతీయ రైల్వే ప్రయాణికుల సేవలను ఆధునీకరిస్తోంది. వందేభారత్ సర?వసుల సంఖ్య 164కు చేరింది. సామర్థ్య పెంపు, కార్యాచరణ సామర్థ్యం మెరుగుదల, ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని చేపట్టే కార్యక్రమాల ద్వారా సమర్థవంతమైన లాజిస్టిక్స్, నమ్మదగిన ప్రయాణికుల సేవలు, ఆధునిక రైల్వే మౌలిక సదుపాయాలను అందించడానికి భారతీయ రైల్వే కట్టుబడి ఉందని కేంద్ర రైల్వే శాఖ వెల్లడించింది. జూన్ 2026లో భారతీయ రైల్వే 142.21 మిలియన్ టన్నుల సరకు రవాణా చేసింది. గతేడాది ఇదే నెలలో 136.71 మిలియన్ టన్నులు రవాణా కాగా, ఈసారి 4 శాతం వృద్ధి నమోదైంది. సరకు రవాణా ద్వారా జూన్ 2025తో పోలిస్తే సుమారు రూ.430 కోట్ల అదనపు ఆదాయం వచ?చింది, ఇది 3 శాతం ఎక్కువ అని కేంద్ర రైల్వే శాఖ గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రధాన వస్తువుల్లో గణనీయమైన వృద్ధి కనిపించింది. ఎరువుల లోడింగ్ 19.1శాతం, ఇతర వస్తువుల రవాణాలో 17.3 శాతం వృద్ధి సాధించింది. ఇనుప ఖనిజం(9.4 శాతం), దేశీయ బొగ్గు(4.9శాతం), క్లింకర్ (7.2 శాతం) రవణాలోనూ వృద్ధిని కనబర్చింది. ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రధాన రంగాల నుంచి కొనసాగుతున్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తోందని మంత్రిత్వశాఖ తెలిపింది. మొదటి త్రైమాసికంలో 419.08 మిలియన్ టన్నుల సరకు లోడ్

2026--27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం(ఏప్రిల్--జూన్)లో రైల్వే 419.08 మిలియన్ టన్నుల సరకును లోడ్ చేసింది. 2025--26 ఇదే కాలంలో 413.05 మిలియన్ టన్నులు కాగా, ఈసారి స్వల్ప వృద్ధి నమోదైంది. ఇనుప ఖనిజం లోడింగ్ 7.44 శాతం, క్లింకర్ 6.54 శాతం, ఇతర వస్తువుల రవాణా 12.16% పెరిగినట్లు రైల్వేశాఖ పేర్కొంది. వేసవి కాలంలో థర్మల్ పవర్ స్టేషన్ల అవసరాలను తీర్చేందుకు గతేడాది జూన్‌తో పోలిస్తే ఈ జూన్‌లో పవర్ ప్లాంట్లకు 7 శాతం ఎక్కువ దేశీయ బొగ్గును రైల్వే సరఫరా చేసింది. దీంతో దేశవ్యాప్తంగా నిరంతర విద్యుత్ ఉత్పత్తికి సహకారం అందినట్లు హర్షం వ్యక్తం చేసింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్.. సెన్సెక్స్ 261 పాయింట్లు లాభం



భారత స్టాక్ మార్కెట్ శుక్రవారం లాభాల్లో ముగిసింది. వరుసగా మూడో రోజు లాభంతో ఈ వారం ట్రేడింగ్ ముగిసింది. సెన్సెక్స్ 261 పాయింట్లు, నిఫ్టీ 95 పాయింట్లు లాభపడ్డాయి. మార్కెట్‌లో అస్థిరత, లాభాల స్వీకరణ కొనసాగినప్పటికీ చివరకు ట్రేడింగ్ లాభాల్లో ముగియడం విశేషం. ఉదయం 9.15 గంటలకు మార్కెట్ లాభాల్లో ప్రారంభమైంది. ఉదయం బీఎస్‌ఈ సెన్సెక్స్ దాదాపు 450 పాయింట్ల లాభంతో 77,950 వద్ద, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 150 పాయింట్ల లాభంతో 24,300 వద్ద ప్రారంభమైంది. చివరకు సెన్సెక్స్ 261 పాయింట్ల లాభంతో 77,763 వద్ద, నిఫ్టీ 95 పాయింట్ల లాభంతో 24,270 వద్ద ముగిసింది. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు భారీగా దూసుకెళ్లాయి. ఈ సంస్థ షేర్లు దాదాపు 5.80% దూసుకెళ్లాయి. టెక్ మహీంద్రా 1.81%, బజాజ్ ఫిన్‌సర్వ్ 2.13%, భారతీ ఎయిర్‌టెల్ 1.81%, సన్‌ఫార్మా 1.77% లాభపడ్డాయి. నిఫ్టీ రియాల్టీ షేర్లు, ఐటీ, ఎఫ్ఎంసీజీ, మెటల్, ఫార్మా షేర్లు కూడా లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ షేర్లలో యాక్సిస్ బ్యాంక్ అత్యధికంగా 1.56% నష్టపోయింది. ఎస్బీఐ 1.13%, మహీంద్రా అండ్ మహీంద్రా 1.1%, లార్సన్ అండ్ టర్బో 0.83% నష్టపోయాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 95.22గా ఉంది. బంగారం ఔన్స్ ధర అంతర్జాతీయ మార్కెట్‌లో 4,179 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు ఆసియా మార్కెట్లు శుక్రవారం స్వల్పంగా లాభాల్లో ముగిశాయి. దక్షిణ కొరియా కోస్పి 1.4 శాతం, జపాన్ నిక్కీ 0.3 శాతం లాభపడ్డాయి.

# భారత్‌తో రెండో టీ20.. ఇంగ్లండ్ తుది జట్టు ప్రకటన!

మాంచెస్టర్ వేదికగా శనివారం భారత్‌తో జరగనున్న రెండో టీ20 కోసం ఇంగ్లండ్ తమ తుది జట్టును ప్రకటించింది. తొలి టీ20కు విశ్రాంతి తీసుకున్న స్టార్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ తిరిగి ప్లేయింగ్ ఎలెవన్‌లోకి వచ్చాడు. పేసర్లు ల్యూక్ వుడ్, సాకిబ్ మహమూద్ స్థానాల్లో జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్‌లకు తుది జట్టులో చోటు దక్కింది. ఈ మ్యాచ్‌తో జోష్ టంగ్ ఇంగ్లండ్ తరపున టీ20 అరంగేట్రం చేయనున్నాడు. టంగ్ ఇప్పటికే టెస్ట్ జట్టులో రెగ్యులర్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఈ రైట్ ఆర్మ్ పేసర్ ఇప్పటివరకు ఇంగ్లండ్ తరపున 12 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. టీ20ల్లో మాత్రం అతడికి పెద్దగా అనుభవం లేదు. ఇప్పటివరకు కేవలం 21 టీ20లు మాత్రమే ఆడాడు. అతడి పేరిట 29 టీ20 వికెట్లు ఉన్నాయి.

**సాకిబ్‌పై వేటు**

కాగా తొలి మ్యాచ్‌లో సాకిబ్ మహమూద్ 33 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టినప్పటికి.. ఆర్చర్ కోసం అతన్ని పక్కన పెట్టడం గమనార్హం. 2026 టీ20 ప్రపంచకప్ తర్వాత ఆర్చర్‌కు ఇదే మొదటి అంతర్జాతీయ టీ20 మ్యాచ్. కచ్చితంగా పవర్‌ప్లేలో అతడి నుంచి భారత బ్యాటర్లకు కఠిన సవాల్ ఎదురు కానుంది.



**ఇంగ్లండ్ తుది జట్టు**
ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్, హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జాకబ్ బెథెల్, టామ్ బాంటన్, సామ్ కరన్, విల్ జాక్స్, లియామ్ డాసన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, జోష్ టంగ్.

## వరసగా నాలుగోసారి 16వ రౌండ్‌కు స్విట్జర్లాండ్.. అల్జీరియా ఖేల్‌ఖతం..!

ఫిఫా వరల్డ్‌కప్ 2026 నాకౌట్ దశలో స్విట్జర్లాండ్ దుమ్మురేపింది. ఉత్కంఠ రేపిన 32వ రౌండ్‌లో సాంకేతికంగా బలమైన అల్జీరియాను చిత్తుగా ఓడించింది. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా 2-0తో గెలుపొందిన స్విస్ టీమ్ 16వ రౌండ్‌కు దూసుకెళ్లింది. ఫిఫా వరల్డ్‌కప్‌లో నాలుగోసారి స్విట్జర్‌లాండ్ ఈ రౌండ్‌లో ప్రవేశించింది. స్విట్జర్‌లాండ్ జట్టు 16వ రౌండ్‌లో అడుగుపెట్టింది. శుక్రవారం జరిగిన 32వ రౌండ్‌లో అల్జీరియాపై సంపూర్ణ ఆధిపత్యం చెలాయించిన స్విస్ టీమ్ 2-0తో ముందంజ వేసింది. మెగా టోర్నీలో గొప్పగా రాణిస్తున్న అల్జీరియా వ్యూహాల్ని స్విట్జర్‌లాండ్ సమర్థంగా తిప్పికొట్టింది. ఆట మొదలైన 10వ నిమిషంలోనే జోహన్ మన్జాంబి గోల్ అందించాడు. అల్జీరియా ఆటగాళ్ల నుంచి చాకచక్యంగా బంతిని తప్పించిన జోహన్.. ఎడమవైపు నుంచి బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపాడు. రెండో అర్ధ భాగం ఆరంభంలోనే డాన్ డోయో మరో గోల్ కొట్టగా స్విట్జర్‌లాండ్ 2-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఊహించని ఓటమితో అట్లాస్ లయన్స్ ఇంటిదారి పట్టగా.. ఆ జట్టు కెప్టెన్



రియాజ్ మహ్రేజ్ అంతర్జాతీయ కెరీర్ సైతం ముగిసినట్లైంది.

# స్పోర్ట్స్

## వైభవ్ సూర్యవంశీ అరంగేట్రంపై రచ్చ.. స్పందించిన బీసీసీఐ



టీమిండియా తరపున అరంగేట్రం కోసం యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ నిరీక్షణ కొనసాగుతోంది. ఐర్లాండ్ సిరీస్‌లో రెండు మ్యాచ్‌లకు బెంచ్‌కే పరిమితమైన వైభవ్.. ఇప్పుడు ఇంగ్లండ్ టూర్‌లోనూ డెబ్యూ చేసే సూచనలు కనిపించడం లేదు. వర్షం కారణంగా రద్దు అయిన తొలి టీ20లో వైభవ్‌కు భారత తుది జట్టులో చోటు దక్కలేదు. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్‌లనే ఓపెనింగ్ జోడీగా టీమ్ మేనేజ్‌మెంట్ కొనసాగిస్తోంది. సంజూ వరుసగా మూడు మ్యాచ్‌లలో విఫలం కావడంతో సూర్యవంశీకి తుది జట్టులో చోటు కల్పించాలన్న డిమాండ్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి. హెడ్ కోచ్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లు మాత్రం సీనియర్ ప్లేయర్లకే మద్దతు ఇస్తున్నారు. దీంతో గంభీర్, అయ్యర్ తీరుపై చాలా మంది మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా కీలక వ్యాఖ్యలు చేశారు. కెప్టెన్, కోచ్ విమర్శలు చేయడం సరికాదని శుక్లా అన్నారు. వైభవ్ సూర్యవంశీకి అద్భుతమైన టాలెంట్ ఉంది. అందులో ఎలాంటి సందేహం లేదు. ఐపీఎల్‌లో ఇప్పటికే తనను తాను నిరూపించుకున్నాడు. జట్టు మేనేజ్‌మెంట్‌పై వస్తున్న విమర్శలు నా వరకు వచ్చాయి. నేను ఒక్క విషయం స్పష్టం చేయాలనుకుంటున్నాను. మ్యాచ్ పరిస్థితిని బట్టి కోచ్, కెప్టెన్ తుది నిర్ణయం తీసుకుంటారు. సరైన సమయం వచ్చినప్పుడు వైభవ్‌కు ఖచ్చితంగా అవకాశం లభిస్తుంది. అంతవరకు ఇలాంటి అనవసర విమర్శలు చేయడం ఆపాలి." అని 'టైమ్స్ నౌ'తో శుక్లా పేర్కొన్నారు.

# బేబీ బంప్‌తో వర్కౌట్ చేస్తున్న సమంత



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు సోషల్ మీడియాలో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న తాజా ఫోటో డంప్‌లో వర్కౌట్ చేస్తున్న వీడియో అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా వీడియోలో ఆమె లుక్‌పై నెట్టింట విస్తృతంగా చర్చ జరుగుతోంది.తాజా వీడియోలో సమంత జిమ్‌లో అప్పర్ బాడీ వ్యాయామాలు చేస్తూ కనిపించింది. ఫిట్‌నెస్‌కు ఎప్పుడూ ప్రాధాన్యం ఇచ్చే సమంత, కఠినమైన వ్యాయామాలను ఎంతో నిబద్ధతతో పూర్తి చేస్తున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. ప్రతి సెట్ అనంతరం కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటూ మళ్లీ వ్యాయామం కొనసాగించింది. అయితే, ఈ వీడియో నేపథ్యంలో సోషల్ మీడియాలో సమంత వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అనేక ఊహాగానాలు కూడా వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఆమె గర్భవతిగా ఉన్నారనే ప్రచారం కొద్ది రోజులుగా జరుగుతూ రాగా, దీనిపై సామ్ క్లారిటీ ఇచ్చింది. ఇటీవల మా ఇంటి బంగారం సక్సెస్ మీట్‌లో తాను ప్రగ్నెంట్ చెప్పుకొచ్చింది. అయితే ఫిట్‌నెస్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, గర్భధారణ సమయంలో వ్యాయామం చేయాలనుకునే వారు తప్పనిసరిగా వైద్యుల సూచనలు, పర్యవేక్షణలోనే తగిన వ్యాయామాలు చేయాలి. ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిస్థితి భిన్నంగా ఉండటంతో, ఒకరికి అనుకూలమైన వ్యాయామం మరొకరికి సరిపోవాల్సిన అవసరం లేదు. మరోవైపు, సమంత తన కెరీర్‌లో వరుస ప్రాజెక్టులతో బిజీగా కొనసాగుతోంది. నటిగా మాత్రమే కాకుండా నిర్మాతగానూ కొత్త అడుగులు వేస్తూ విభిన్న కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడంపై దృష్టి సారిస్తోంది. ప్రస్తుతం ఆమె పంచుకున్న ఫిట్‌నెస్ వీడియో మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల ప్రశంసలు అందుకుంటోంది.

# ‘బ్లాస్ట్’ దర్శకుడితో సినిమా?



తమిళ యాక్షన్ థ్రిల్లర్ ‘బ్లాస్ట్’ చిత్రంతో తొలి ప్రయత్నంలోనే టాలెంటెడ్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు సుభాష్ కె రాజ్. అర్జున్, అభిరామి, ప్రీతి ముకుందన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించింది. ప్రస్తుతం ఓటీటీలో సైతం ఆదరణ చూరగొంటున్నది. దర్శకుడు సుభాష్ కె రాజ్ ఎంచుకున్న కాన్సెప్ట్, మేకింగ్‌స్టైల్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. ఈ యువ దర్శకుడితో హీరో నాని ఓ సినిమా చేయబోతున్నారని వార్తలొస్తున్నాయి. ఇప్పటికే ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయని, త్వరలో అధికారిక ప్రకటన రానుందని ఫిల్మ్‌నగర్ టాక్. ఇదిలావుండగా నాని తాజా చిత్రం ‘ది ప్యారడైజ్’ షూటింగ్ తుదిదశకు చేరుకుంది. ఆగస్ట్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత ఆయన సుజీత్ దర్శకత్వంలో ‘బ్లడీ రోమియో’ సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే.



# సుకుమార్ - దేవిశ్రీ ప్రసాద్ కాంబోకి బ్రేక్.. రామ్ చరణ్ సినిమా నుండి డీఎస్పీ ఔట్?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, క్రేజీ డైరెక్టర్ సుకుమార్ కలయికలో రూపుదిద్దుకోబోతున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం చ=జ17 మ్యూజిక్ డైరెక్టర్ మార్పుకు సంబంధించి ఇండస్ట్రీలో ఒక సంచలన వార్త చక్కర్లు కొడుతోంది. ఈ భారీ ప్రాజెక్ట్ నుండి సుకుమార్ ఆస్థాన సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ తప్పుకున్నట్లు ఫిలిం నగర్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ ‘రంగస్థలం’ తర్వాత రాబోతున్న సినిమా కావడంతో, దేవిశ్రీ ఈ ప్రాజెక్ట్‌లో లేరనే ప్రచారం మెగా అభిమానులతో పాటు సినీ ప్రియులను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ షాకింగ్ మార్పు వెనుక ఇటీవల విడుదలైన ‘పుష్ప 2: ది రూల్’ చిత్రం సమయంలో తలెత్తిన కొన్ని క్రియేటివ్ డిఫరెన్సెస్ ఉన్నట్లు తెలుస్తోంది. పుష్ప 2 బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ (దీ+వీ) మరియు రీ-రికార్డింగ్ పనులలో అనుకున్న సమయానికి అవుట్‌పుట్ రాకపోవడం, ఆ కారణంగా ఇతర మ్యూజిక్ డైరెక్టర్ల సేవలను సుకుమార్ ఉపయోగించుకోవాల్సి రావడం వంటి పరిణామాల వల్లే దేవిశ్రీతో సుకుమార్ బంధానికి బ్రేక్ పడిందని ఇండస్ట్రీ టాక్. ఈ క్రమంలోనే దేవిశ్రీ ప్రసాద్ స్థానంలో సరికొత్త సంగీతాన్ని అందించేందుకు బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ శాశ్వత్ సచ్‌దేవ్‌తో పాటు కోలీవుడ్ యంగ్ సెన్సేషన్స్ హర్షవర్ధన్ రామేశ్వర్ లేదా సాయి అభ్యంకర్ ల పేర్లను సుకుమార్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. 2024 హోలీ సందర్భంగా ఈ సినిమాను అధికారికంగా ప్రకటించినప్పుడు పోస్టర్‌పై దేవిశ్రీ ప్రసాద్ పేరే ఉన్నప్పటికీ, తాజా మార్పులపై మైత్రీ మూవీ మేకర్స్ లేదా సుకుమార్ టీమ్ నుండి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం సుకుమార్ స్క్రిప్ట్ వర్క్‌ను పక్కాగా సిద్ధం చేసే పనిలో ఉండగా, రామ్ చరణ్ తన ప్రస్తుత చిత్రం ‘పెద్ది’ పూర్తయిన తర్వాత దసరా సీజన్ ముగిశాక ఈ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించే అవకాశం ఉంది, అప్పటివరకు ఈ మ్యూజిక్ డైరెక్టర్ సస్పెన్స్‌కు తెరపడకపోవచ్చు.

# మళ్లీ గ్యాప్ తీసుకుంటే మా ఇంటికొచ్చి కొట్టండి



అక్కినేని కుటుంబం నుంచి హీరోగా ఎంట్రీ ఇచ్చిన అఖిల్ అక్కినేని కెరీర్‌లో ఇప్పటివరకు ఆశించిన స్థాయి విజయం అందుకోలేకపోయినా, కొత్త ఉత్సాహంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటించిన తాజా చిత్రం లెనిన్ జూలై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అఖిల్ తన కెరీర్, మూడు సంవత్సరాల విరామం, భవిష్యత్ ప్రణాళికలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మూడు సంవత్సరాలుగా తన నుంచి సినిమా రాకపోవడంతో అభిమానులు నిరాశ చెందారని అఖిల్ అన్నారు. ఇంత పెద్ద గ్యాప్ వచ్చినందుకు ముందుగా అభిమానులందరికీ క్షమాపణలు చెబుతున్నాను. కానీ ఇకపై సినిమాల మధ్య ఇంత విరామం ఉండదు. వరుసగా సినిమాలు చేస్తాను. ఒకవేళ మళ్లీ ఇంత సమయం తీసుకుంటే మా ఇంటికొచ్చి నన్ను కొట్టండి. ఆ బాధ్యతను నేనే తీసుకుంటున్నాను అంటూ ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. ‘లెనిన్’ విడుదలైన వెంటనే ఇప్పటికే విన్న పలు కథల్లో మంచి ప్రాజెక్టులను ఎంపిక చేసి బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయనున్నట్లు వెల్లడించారు. గత చిత్రం ఏజెంట్ తర్వాత ఎందుకు కనిపించలేదన్న ప్రశ్నకు కూడా అఖిల్ సమాధానం ఇచ్చారు.సినిమా విడుదలైన మూడు నెలల తర్వాత ప్రమాదవశాత్తూ బాత్రూమ్‌లో జారి గాజు ముక్కలపై పడటంతో ఎడమ చేతికి తీవ్ర గాయమైందని తెలిపారు. ఆ ప్రమాదం కారణంగా రెండు శస్త్రచికిత్సలు చేయాల్సి వచ్చిందని, మొత్తం 48 కుట్లు పడ్డాయని చెప్పారు. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి దాదాపు 16 నెలలు పట్టిందని, అనంతరం సరైన కథ కోసం కూడా కొంత సమయం కేటాయించాల్సి వచ్చిందని వివరించారు.ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ‘లెనిన్’ ట్రైలర్ విడుదల కార్యక్రమంలో కూడా అఖిల్ భావోద్వేగంగా మాట్లాడారు. ఈసారి నేను ఎక్కువగా మాట్లాడను. నా సినిమానే మాట్లాడుతుంది. గత కొద్ది రోజులుగా విశ్రాంతి లేకుండా పని చేస్తున్నా, అభిమానుల ప్రేమ, ఉత్సాహం నాకు కొత్త శక్తిని ఇచ్చాయి. ఈసారి నన్ను నమ్మండి అని ఆయన అన్నారు. దర్శకుడు మురళీ కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న ‘లెనిన్’లో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రాన్ని అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మించారు.ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన లభించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ చిత్రంతో అఖిల్ తన కెరీర్‌లో బలమైన విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967